# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్   గురువారం, 03 అక్టోబర్ 2024   సంపుటి: 17 సంచిక: 146   పేజీలు: 12 వెల: రూ.5   RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## మహాత్ముడికి ఘనంగా నివాళి

**రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళి**

**గాంధీ, శాస్త్రిలకు సిఎం రేవంత్ నివాళి**



న్యూఢిల్లీ,అక్టోబర్2(ప్రజాజ్యోతి): జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి

మిగతా 12లో..

## ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ

**అధికారికంగా ప్రారంభించిన వ్యూహకర్త**

న్యూఢిల్లీ,అక్టోబర్2(ప్రజాజ్యోతి): ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని బుధవారం అధికారికంగా ప్రారంభించారు. 'జన్ సురాజ్ పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. తమ పార్టీ రెండేళ్లుగా

మిగతా 12లో..



## డిజిటల్ హెల్త్‌కార్డు ప్రొఫైల్ రూపకల్పన

**238 ప్రాంతాల్లో నేటినుంచి పైలట్ సర్వే**

**నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,అక్టోబర్2(ప్రజాజ్యోతి): కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందుపర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్టను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాటుకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ

మిగతా 2లో..

## ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అవధూత దత్తపీఠం

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష**

హైదరాబాద్,అక్టోబర్2(ప్రజాజ్యోతి): అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్ దుండిగల్‌లోని అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడారు. 'గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించా. ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కలిగింది. ఈ ఆశ్రమం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని

మిగతా 2లో..

# 12న మంత్రివర్గ విస్తరణ!?

## రేవంత్ టీంలోకి కొత్త మంత్రులు

## శాఖల మార్పు, ముహూర్తం ఫిక్స్!

**సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనతో హైకమాండ్‌తో చర్చలు**

- శాఖల కేటాయింపులో స్పష్టత వచ్చే అవకాశం!!
- అశావహుల్లో పలువురు సీనియర్ నేతలు!
- గ్రేటర్ నుంచి ఎవరికి మంత్రి పదవి వరించేనో..?



**తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 12న తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే పార్టీ అధినాయకత్వంతో సీఎం రేవంత్ ఈ మేరకు చర్చలు చేసారు. మంత్రివర్గంలో ఖాళీల భర్తీ తో పాటుగా శాఖల మార్పు పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. తన ప్రతిపాదనల తో రేవంత్ తన ఢిల్లీ పర్యటనలో పార్టీ అధినాయకత్వం తో సమావేశం అయ్యారు. గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలుస్తోంది. దసరా నాడు విస్తరణకు నిర్ణయించారని సమాచారం.**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి : ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన లో పార్టీ అధినాయకత్వంతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో హైడ్రా వివాదం తో పాటుగా ప్రస్తుత పరిణామాల పైన చర్చించారు. పీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించటంతో పీసీసీ కార్యవర్గం ఏర్పాటు.మంత్రివర్గ విస్తరణ నామినేటెడ్ పెండింగ్ పదవుల భర్తీ పైన చర్చించినట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో తీసుకొనే వారి పేర్లు దాదాపు ఖరారయ్యాయి. విస్తరణ ఖరారు తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

మిగతా 12లో..

# సమంత విడాకులకు కేటీఆరే కారణం

**సినిమావాళ్లకు డ్రగ్స్ అలవాటుచేసిన ఘనుడు**



**మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు**

- కొండా సురేఖ వ్యాఖ్యలపై వేడెక్కిన రాజకీయం
- బిఆర్ఎస్ నేత కేటీఆర్ లక్ష్యంగా విమర్శల జడి
- కేటీఆర్ తక్షణం సురేఖకు క్షమాపణలు చెప్పాలన్న జగ్గారెడ్డి
- బతుకమ్మ పండగరోజే కేటీఆర్ కుసంస్కారం బయటపడిందన్న సీతక్క



హైదరాబాద్,అక్టోబర్2(ప్రజాజ్యోతి): అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం అలవాటని.. వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనని ఆరోపించారు. బాపూఘాట్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తుపదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరోయిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమా ఇండస్ట్రీ నుంచి తప్పుకోవడానికి ఆయనే కారణం. ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారు. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారు. ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదు. హరీశ్ రావు మనస్సున మనిషిగా స్పందించారు. నాపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయ లక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా.. నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో నాపై ఫేక్ పోస్టులు పెడుతున్నారు'అని సురేఖ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను మెదక్ వెళ్లినప్పుడు.. చేనేత కార్మికుల సమస్యలను చెబుతూ..

మిగతా 2లో..

## కొండా సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రకాశ్‌రాజ్

- మా కుటుంబాన్ని వివాదంలోకి లాగడం సరికాదన్న నాగార్జున
- బాధ్యతగల పదవిలో ఉండి ఇలా మాట్లాడుతారా అన్న సబిత
- కొండా సురేఖను కోర్టుకు ఈడుస్తామన్న మహిళా నేతలు
- మంత్రుల నోళ్లను ఫినాయిల్‌తో కడగాలన్న కేటీఆర్
- మంత్రి సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి
- బిఆర్ఎస్ నేత హరీష్‌రావు డిమాండ్
- మంత్రి సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ నటి హేమ

హైదరాబాద్,అక్టోబర్2(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తాజాగా చేసిన సంచలన వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ ఘాటుగగా స్పందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని టార్గెట్ చేస్తూ హీరోయిన్స్ సమంత , రకుల్ ప్రీత్ సింగ్ పేర్లని ప్రస్తావించడంపై ఆయన భగ్గుమన్నారు. మంత్రి సరైన సాక్ష్యాధారాలు లేకుండా హీరోయిన్ల పేర్లు ప్రస్తావించడంపై ఆయన 'ఎక్స్ ఖాతా ద్వారా అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ సిగ్గులేని రాజకీయాలు? సినిమాల్లో నటించే ఆడవాళ్ళంటే చిన్న చూపా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన

మిగతా 2లో..

## డబ్బులకోసమే మూసీ సుందరీకరణ

- హైడ్రాను నడిపిస్తున్నదే రాహుల్‌గాంధీ
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ విమర్శలు
- గాంధీ, శాస్త్రిలకు కేటీఆర్ నివాళి
- కాంగ్రెస్ పాలనపై గాంధీలు స్పందించాలని సూచన



హైదరాబాద్,అక్టోబర్2(ప్రజాజ్యోతి): డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు

మిగతా 2లో..

## న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం

**ఏకంగా 560 కేజీలకు పైగా డ్రగ్స్ స్వాధీనం**

న్యూఢిల్లీ,అక్టోబర్2(ప్రజాజ్యోతి): దేశ రాజధాని న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం రేపాయి. దేశ చరిత్రలో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు ఢిల్లీ పోలీసులు. ఢిల్లీలో సోదాలు నిర్వహించిన పోలీసులు ఏకంగా 560 కేజీలకు పైగా డ్రగ్స్

మిగతా 12లో..

## యాదాద్రి గోపురం స్వర్ణతాపడం

**త్వరలోనే పనులకు శ్రీకారం**

యాదగిరిగుట్ట,అక్టోబర్2(ప్రజాజ్యోతి): యాదాద్రి ఆలయ విమాన గోపుర స్వర్ణమయ ఆకృతిని అధికారులు తాజాగా ఖరారు చేసినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. యాదాద్రి స్వర్ణతాపడం పనులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇటీవలే మంత్రి కొండా సురేఖ సమీక్ష

మిగతా 2లో..

## మూసీ బాధితులకు అండగా బీజేపీ పోరాటం

**నేటినుంచే కార్యాచరణ ఉంటుంది: కిషన్ రెడ్డి**

**మూసీ బాధితులను పరామర్శించిన కేంద్రమంత్రి**

హైదరాబాద్,అక్టోబర్2(ప్రజాజ్యోతి): హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట

మిగతా 2లో..



# సంపాదకీయం

## ఇంకెంతకాలం పర్యావరణ విధ్వంసం

ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. ఖరీఫ్ సీజనులో వ్యవసాయం సాగేందుకు వీలుగా సమతుల్య వానలు పడాల్సి ఉండగా దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. గతేడాదితో పోలిస్తే ఈ యేడు వర్షాలు అధికంగానే కురిసాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా ఎక్కడా వాననీటి నిల్వలజాడ కానరావడం లేదు. జలశక్తి అభియాన్ పేరుతో అధికారులు పర్యటనలు చేస్తున్నా ఎక్కడా వాటి ఫలితాలు కానరావడం లేదు. నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. దీనికితోడు ఇటీవల వరదలు దేశవ్యాప్తగా అతలాకుతలం చేశాయి. అయినా వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తాయి. కేళ వయనాడ్ అతలాకుతలం అయ్యింది. బీహార్ రాజధాని పాట్నా కూడా వరదనీటిలో మునిగిపోయింది. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకావం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ప్రధానంగా ఇటీవల సాయంత్రం కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ నగరవాసులు వణికి పోతున్నారు. క్యూములోనింబస్ మేఘాలతో పలు ప్రాంతాల్లో కుండపోత వాన కురిసిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కేవలం గంట పాటు కురిసిన భారీవర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడడం ఇప్పుడు పట్టణవాసులకు షరా మామూలయ్యింది. క్యుములోనింబస్ మేఘాలకు తోడు ఉపరిత ఆవర్తనం కారణంగా దేశవ్యాప్తంగా జోరు వానలు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోనే చూసుకుంటే రాయలసీమ, నెల్లూరు తీవ్ర వర్షాభావం ఎదుర్కొంటున్నాయి. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్థవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రాను రాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణ వేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. మితిమీరిన గనుల, క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జల విపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ నేటికీ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాల గురించి చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో జనజీవనం అస్తవ్యస్త మవుతోంది. లక్షలాది మందిని సహాయ శిబిరాలకు తరలించాల్సి వస్తోంది. ఇటీవల ఎపి, తెలంగాణలో బుడమేరు, మున్నేరు మునగడంతో నష్టం అపారంగా జరిగింది. కొన్ని రోజుల పాటు విజయవాడ, ఖమ్మం ప్రాంతాలు జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. లక్షలాది ఎకరాల్లో పంటలకు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు అపార నష్టం వాటిల్లింది. ఆర్థిక నగరం ముంబయి ఈ నెల రోజుల్లో మూడు తడవలు ముంపునకు గురైంది. ఉత్తరాఖండ్‌లో నదులు పొంగి పొర్లాయి. ఎగువ రాష్టాల్లో కురిసిన వానలకు గోదావరి ఉప్పొంగి మన దగ్గర ఉభయ గోదావరి జిల్లాల్లోని లంక, ఏజెన్సీ గ్రామాలు నీటి ముంపునకు గురయ్యాయి. ఈ అనుభవాలు గుణపాఠాలు కావాలి. ఎందుకు ఇలా జరిగింతో గుర్తించాలి. నదులను, కాలువలను ఆక్రమించడం ఆనవాయితీగా మారింది. వాటిని తొలగించాల్సిందే. లేకుంటే భవిష్యతం మరింత దుర్భరం కాగలదు. నదులు, కాలువలను ఆక్రమించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. మూసీ రోణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విపక్ష బిఆర్ఎస్ తప్పుపట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వాటి విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలి. పర్యావరణ విధ్వంసం జరగకుండా చూడాలి. అప్పుడే వరదల నుంచి ముప్పు తప్పగలదు.

# సమంత విడాకులకు కేటీఆరే కారణం



మొదటిపేజీ తరువాయి..

బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు గౌరవ సూచకంగా తనకు ఒక నూలు దండ వేస్తే.. దాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా అసభ్యకరంగా ట్రోల్ చేసిందంటూ మంత్రి కొండా సురేఖ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ట్రోలింగ్ చూసి గడిచిన రెండ్రోజులుగా తనకు అన్నం సహించడం లేదని, నిద్ర పట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు ఇంట్లో ఆడవాళ్లపైనా ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికెలా ఉంటుందని ప్రశ్నించారు. రఘునందన్‌రావు తనకు సోదర సమానుడని, ఆయన తనకు ఫోన్ చేసి బాధపడ్డారని వెల్లడించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టులో డీపీ హరీశ్‌రావుది ఉ ఒదన్నారు. తనపైన జరిగిన ట్రోలింగ్‌కు హరీశ్, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకపైన ఇలా ట్రోలింగ్‌లు చేస్తే క్షమించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు.. కేటీఆర్ బట్టలు విప్పించి బజారున ఉ రికిస్తరని హెచ్చరించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టుపైన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. కాగా.. మీడియా సమావేశం ముగిసేలోపు సురేఖ పలుమార్లు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలపైన సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని, ఈ వర్గాలు కన్నెర్ర చేస్తే వారెక్కడుంటారని ప్రశ్నించారు. సురేఖపై పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. కాగా, కొండా సురేఖపై ట్రోలింగ్‌లను నిరసిస్తూ తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ భవన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉ ద్రిక్తత నెలకొంది పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే కొండా సురేఖపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. మహిళలపై గౌరవించాలని హితవుపలికారు. సోషల్ మీడియాలో మంత్రి కొండా సురేఖను కించపరుస్తూ ట్రోల్ చేయడం..ఆమె కెటిఆర్ లక్ష్యంగా చేసిన విమర్శలతో ఇప్పుడు తెలంగాణ రాజకీయం వేడెక్కింది. కెటిఆర్ సినిమా వాళ్ల జీవితాల్లో నిప్పులు పోశాడని చేసిన విమర్శలకు బిఆర్ఎస్ శ్రేణులు ఘాటుగా స్పందించారు. కొండా సురేఖకకు మద్దతుగా సీతక్క, జగ్గారెడ్డిలు నిలిచారు. అయితే ఈవ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజు కూడా తీవ్రంగా స్పందించారు. సినిమాలను కించపరుస్తారా అని మండిపడ్డారు. ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో తమను వివాదంలోకి లాగడం తగదని నటుడు నాగార్జున అన్నారు. మొత్తంగా ఇప్పుడు పరస్పర విమర్శల పర్వం సాగుతోంది. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పుడు ట్రోలింగ్‌ను ఖండిస్తున్నట్లు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌కు దండలు వేసిన ఆడవాళ్లను అలాగే చూస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కొత్త సంస్కృతికి తెర తీస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కొండా సురేఖకి కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంలో ఆమె తప్పు లేదన్నారు. 'కొండా సురేఖ విషయంలో పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్.. పెద్దరికంగా వ్యవహారం ఉండాల్సింది. బీఆర్ఎస్.. సోషల్ మీడియాని కంట్రోల్ చేయకపోవడం తప్పు. పుండు మీద కారం చల్లినట్టు కేటీఆర్ చేశారు. అసలే మంత్రి ఫైర్ బ్రాండ్.. ముట్టుకోకుంటే ఏం అనదు. తెలిసి కూడా ఎందుకు ఆమె జోలికి ఎందుకెళ్లారు. బీఆర్ఎస్‌కు కొంచం కూడా పరిజ్ఞానం లేకపోవడం బాధాకరం. ఆ పార్టీ వాళ్ళు పదేళ్ల రాజభోగాలు అనుభవించారు కదా. ఇంకో పదేళ్ల పాటు ఓపిక పట్టు కేటీఆర్.. పరిపూర్ణత చెందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకో. రాజకీయ పరిపూర్ణత లేని నాయకుడిగా మిగలొద్దు. కొండా సురేఖకు క్షమాపణ చెప్పు. కేటీఆర్ తప్పు చేసి డిస్టబ్ చేసి.. ఆమెకు అనే అవకాశం మీరే ఇచ్చారు. ఇంట్లో ఉన్న ఆమెని రెచ్చగొట్టి.. తన్నించుకుంటున్నారు. కొండా సురేఖతో కొట్లాడుడు అంత సులభం కాదు. రాహుల్ గాంధీపైనా కేటీఆర్ నిందలు వేస్తున్నారు. ఇది సరికాదు. గాంధీ కుటుంబం గురించి ప్రజలకు బాగా తెలుసు. 52 ఏండ్లు దేశాన్ని పాలించింది రాహుల్ గాంధీ కుటుంబం. వాళ్ళ ఆస్తులు ప్రభుత్వ భవనాలే. మీరు సంపాదించింది మీ నాన్న లాగే కదా. పనికి మాలిన మాటలు మాట్లాడితే ఖబర్దార్. రాహుల్ గాంధీ పై అబండాలు వేస్తే ఊరుకోం అని జగ్గారెడ్డి అన్నారు.మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ మహిళా మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మంత్రి సీతక్క కూడా మాజీ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించపరిచి కేటీఆర్ తన నైజాన్ని చాటుకున్నారన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం దురదృష్టమని వ్యాఖ్యలు చేశారు. మా నోళ్లను పినాయిల్‌తో కడగాలని మాట్లాడిన కుసంస్కారి కేటీఆర్. పండగల పూట మహిళ పట్ల చీప్ కామెంట్ చేసే కేటీఆర్ నోటినే యాసిడ్‌తో కడగాలి' అంటూ ధ్వజమెత్తారు. పండగల పూట మహిళలు, మహిళా మంత్రులను కించపరచడం కేటీఆర్‌కు ఫ్యాషన్ అయిపోయిందన్నారు. రాఖీ పండగ రోజు బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు చేసుకోవచ్చు అని అన్నారని.. ఇప్పుడు బతుకమ్మ పండుగ మొదటి రోజు చిట్ చాట్ పేరుతో మహిళా మంత్రుల గురించి చాలా చులకనగా గా మాట్లాడారన్నారు. అదే విషయం మీడియా ముఖంగా చెప్పి ఉంటే మహిళలే బుద్ధి చెప్పేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా మంత్రులను పదే పదే కించపరుస్తూ తన దొర దురంకారాన్ని కేటీఆర్ చాటుకుంటున్నారన్నారు. చాటుమాటుగా నాలుగు గోడల మధ్య మాట్లాడటం కాదని.. ధైర్యముంటే బహిరంగంగా మాట్లాడాలన్నారు. 'నేనెప్పుడూ వ్యక్తిగతంగా ఎవరినీ దూషించలేదు.. దూషణలకు, బూతులకు బ్రాండ్ అంబాసిడరే మీరు. నేను మిమ్మల్ని వ్యక్తిగతంగా దూషించినట్లు ఆధారాలు చూపిస్తావా? రాజకీయాల్లో మేము ఉండకూడదన్న లక్ష్యంతోనే బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా మాపై పదేపదే అభ్యంతరకర కామెంట్స్ చేయిస్తున్నారు. కనీసం సొంత సోషల్ మీడియాను కట్టడి చేయాలన్న సభ్యత కేటీఆర్‌కు లేదు. నువ్వు ఇలానే రెచ్చిపోతే రేపు మీ కుటుంబ సభ్యులు తలదించు కోవాల్సి వస్తుంది' అంటూ మంత్రి సీతక్క హెచ్చరించారు.

## యాదాద్రి గోపురం స్వర్ణతాపడం

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఆకృతి ఖరారుతో త్వరలోనే పనులు మొదలు కానున్నాయి. తొలుత స్వర్ణతాపడాన్ని 127 కిలోల బంగారంతో చేయాలని నిర్ణయించినా వివిధ కారణాలతో దాన్ని 65 కిలోలకు తగ్గించారు. విరాళాల ద్వారా ఇప్పటివరకు 11 కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమకూరినట్లు సమాచారం. బంగారు తాపడంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్ణయం తీసుకున్నారు. పలువురు బంగారాన్ని విరాళంగా అందచేశారు. దీంతో ఆ మేరకు పనులు కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్ణయించింది. పూర్తి వివరాలు ఒకట్రెండు రోజుల్లో వెల్లడవుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

## డబ్బులకోసమే మూసీ సుందరీకరణ

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది సీఎం రేవంత్‌రెడ్డి కాదని.. రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. కేవలం డబ్బు కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అనికేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు.. మూసీ ప్రాజెక్టును ఏ



కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా.. అని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రకాశ్‌రాజ్



మొదటిపేజీ తరువాయి..

షాకింగ్ కామెంట్స్, ఆమె కామెంట్స్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతున్నాయి. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడడం బాధాకరమని ఆమె అన్నారు. ఎక్స్ వేదికగా స్పందించిన సబితా ఇంద్రారెడ్డి.. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించినారా? బాధ్యతగల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడటం బాధాకరమని సబిత పేర్కొన్నారు. సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి.. సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మరోవైపు బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి రాథోడ్,మాలోత్ కవితలు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలపై కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు తదితర అఘాయిత్యాలపై ఏనాడూ మాట్లాడని మంత్రి కొండా సురేఖ కెటిఆర్‌పై బట్టకాల్చి మీదవేయడం దారుణమని అన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో సినీ తారల కుటుంబాలను అవమాన పరిచారని అన్నారు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నేత వై సతీశ్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. విడాకులకు కేటీఆర్ కారణమని.. సమంత చెప్పిందా..? నాగచైతన్య చెప్పిందా నీకు..? అని కొండా సురేఖను వైఎస్సార్ సూటిగా ప్రశ్నించారు. మొన్న ఎడ్సిన ఏడ్పు ఈ చిల్లర మాటలు మాట్లాడేటప్పుడు గుర్తు రాలేదా? అని వైఎస్సార్ అడిగారు. ఒక స్త్రీ ని చూస్తే అమ్మ అని అనేలా ఉండాలి కానీ నీ అమ్మ అని అనేలా ఉండకూడదని చెప్పారు. మూసీ ప్రక్షాళన కాదు ముందు మీ నోర్లు ప్రక్షాళన చేసుకోవాలి. నేను ఆడదాన్ని ఏడవొచ్చు, తిట్టొచ్చు, ఏదైనా చేయొచ్చు అనుకుంటే చూస్తూ ఊరుకోరు. మీడియా నన్ను మర్చిపోయింది.. వార్తల్లో ఉండాలి అని ఈ డ్రామాలు చేస్తున్నట్టుంది. మీకున్న పదవి వాడుకొని మంచి పనులు చేసి అటు మీడియాని ఇటు ప్రజలను మెప్పించుకోండి అని వైఎస్సార్ విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు.. పెడబొబ్బలు దేనికి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆమెపై ఎవరు మాట్లాడలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇదే సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొండా సురేఖ గతంలో ఉచ్చ ఆగడం లేదా అని అనలేదా..? ఇంకా ఆమె గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి. గతంలో ఇదే కొండా సురేఖ మాట్లాడిన వీడియోలు పంపిస్తా మీకు కావాలంటే.. ఇదే కొండా సురేఖ హీరోయిన్ల ఫోన్లు టాప్ చేశారని కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా? వాళ్లకు మనోభావాలు ఉండవా? మాపైన అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడలేదా? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా.. వెంటనే ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ వేసి కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలి అని కేటీఆర్ సూచించారు. మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆమె బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను పోస్టుతో జతపరిచారు. బాధ్యతగల మంత్రిగా దిగజారి మాట్లాడడం మంచిది కాదు. కొండా సురేఖపై జరిగిన ట్రోలింగ్‌ను ఒక మహిళగా ఖండించాం. కానీ, ఇవాళ సినీ పరిశ్రమలో ఉ న్న మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి. ఒక మహిళగా మరో మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. తనపై ఎవరో ట్రోల్ చేస్తే కేటీఆర్‌కు ఆపాదించడం, వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదు. సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని కామెంట్ చేసినప్పుడు తాము మహిళలమన్న విషయాన్ని కొండా సురేఖ మరిచారా అని ప్రశ్నించారు.

మంత్రి కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలి. లేదంటే పరువునష్టం దావా వేస్తాం. భారాసకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్‌పై సురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. మహిళా మంత్రులను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. సినీ పరిశ్రమను కించపరిచే విధంగా కొండా సురేఖ మాట్లాడారని ఘాటుగా స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యల పట్ల మహిళగా సిగ్గుపడుతున్నా. రాష్ట్ర మంత్రి అన్న స్థాయిని మర్చిపోయి ఆమె మాట్లాడుతున్నారు. వారి నోళ్లను యాసిడ్‌తో శుభ్రం చేయాలి. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. హైడ్రాతో పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్‌ను కాపాడుకోవడం కోసమే కొండా సురేఖ, సీతక్కతో మాట్లాడిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ ఆరోపణలు గుప్పిస్తూ.. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో చర్చనీయాంశమయ్యాయి. మంత్రి వ్యాఖ్యలను ఇప్పటికే హీరో నాగార్జునతో పాటు ప్రకాశ్ రాజ్ ఖండించగా.. తాజాగా నటి హేమ కూడా స్పందించింది. మిగతా రంగాల్లో పనిచేసే ఆడవారికి ఎలా అయితే గౌరవం ఇస్తున్నారో.. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా గౌరవం ఇవ్వాలని ఆమె అన్నారు.

## మూసీ బాధితులకు అండగా బీజేపీ పోరాటం

మొదటిపేజీ తరువాయి..

తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం'అని హామీ ఇచ్చారు.

## డిజిటల్ హెల్త్‌కార్డు ప్రొఫైల్ రూపకల్పన

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.



## ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అవధూత దత్తపీఠం

మొదటిపేజీ తరువాయి..



ఆకాంక్షిస్తున్నా. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకొన్న గొప్ప నిర్ణయం. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నా' అని సీఎం అన్నారు. దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య

న్యూఢిల్లీ,అక్టోబర్2(ప్రజాజ్యోతి): రైలు ప్రమాదాలే లక్ష్యంగా ట్రాకులపై రాళ్లు, పేలుడు పదార్థాలు పెట్టిన ఘటనలు ఇటీవల కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లో కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చివేశారు. దీని వెనక క్రిమినల్ ముఠాల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇది భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగం కాదని అధికారులు వెల్లడించారు. ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేసినట్లు పోలీసుల వెల్లడించారు. ఈ ఘటనలో 470 సెం.మీల మేర ట్రాకు పేలిపోయినట్లు తెలిపారు. గోడ్డాలోని లాల్‌మాటియా నుంచి పశ్చిమ బెంగాల్ ఫరక్కాలోని తన పవర్ స్టేషన్‌కు బొగ్గును రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. దేశంలో తరచూ బాంబు బెదిరింపులు అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా రాజస్థాన్‌లోని పలు రైల్వేస్టేషన్‌లకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు ప్రారంభించారు. రాజస్థాన్‌లోని హనుమాన్ ఘర్ జంక్షన్‌లోని స్టేషన్ సూపరింటెండెంట్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఓ లెటర్ ఇచ్చాడు. ఆ లేఖ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ పేరుతో ఉంది. అందులో శ్రీరంగానగర్, బికనీర్, జోధ్‌పూర్, కోట, బుందీ, ఉదయర్‌పూర్, జైపూర్‌తో సహా పలు స్టేషన్‌లలో బాంబు దాడులు జరగనున్నాయని పేర్కొన్నారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు.

**CHANGE OF NAME**

I, **SYED AFSAR S/O SYED AMEER (old name)** born on 04-06-1976 at Nirmal earlier was Holding Passport No. J3451114 Dt: 24-02-2011 hereby Changing my Name and henceforth in future I would be known as **SYED AFSAR MOHIUDDIN S/O SYED AMEER (new name)** H.No. 7-2-83/54-1 Indranagar, Nirmal-504106 Telangana State.

**DECLARANT.**
**SYED AFSAR MOHIUDDIN S/O SYED AMEER**

**Place: Nirmal**
**Date : 01-10-2024**

## మొదటి బహుమతి గెలుచుకున్న మత్తడిగూడ టీం

ఉట్నూర్ అక్టోబర్ 02 ( ప్రజాజ్యోతి)

పోలీసుల ఆధ్వర్యంలో గుడిహత్నూర్ లో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలో గెలుపొంది




మొదటి బహుమతి అందుకున్న ఉట్నూర్ మండలంలోని మత్తడి గూడ టీం క్రీడాకారులకు బుదవారం ఉట్నూర్ పొలిస్టేషన్ లో గెలుపొందిన సందర్భంగా ఎస్ఐ మనోహర్ వాలీబాల్ కిట్ ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిసు సిబ్బందిలు,క్రీడాకారులు ఉన్నారు.

## లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం

ఉట్నూర్ అక్టోబర్ 02 ( ప్రజాజ్యోతి):

సాహితీ వేదిక అధ్యక్షలు కవన కోకిల జాదవ్ బంకట్ లాల్ పుత్రికజాదవ్ సాయి ప్రియ



కరీంనగర్ వైద్య కళాశాలలో ఏంబిబి యస్ సీటు సాధించిన సందర్భంగా ఉట్నూర్ సాహితీ వేదిక పూర్వ అధ్యక్షుడు శ్రావణ్ రాథోడ్ , ప్రచార కార్యదర్శి ఆత్రం మోతిరామ్,ఆర్ఐ జాదవ్ వెంకట రావ్, ఎంఈఓ రాథోడ్ అశోక్ , రాదబాయి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రావణ్ రాథోడ్ మాట్లాడుతూ సాయి ప్రియ పట్టు దలతో తన లక్ష్యాన్ని సాధించడం హర్షించదగ విషయమని అన్నారు. ఆత్రం మోతీరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహకాలు ఉంటే విద్యార్థులు సమాజానికి సేవా చెసే మార్గంలో ఎదుగుతారుని అన్నారు. తల్లిదండ్రుల కోరిక మేరకు సాయి ప్రియ వైద్య వృత్తి కోర్సులో అడ్మిషన్ రావడం సంతోషకరమని అన్నారు.

## డిగ్రీ లెక్చరర్ కి గౌరవ డాక్టరేట్ అవార్డు

ఉట్నూర్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):

వృక్షశాస్త్రంలో మొక్కల పెరుగుదల అనే అంశంపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్



మరడా శ్రీనివాస్ డాక్టరెట్ పట్టా అందుకున్నారు. మండల కేంద్రంలోని కేబీ ప్రాంగణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2014 నుండి ఆయన బాటని లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతకుముందు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ గా విధులు నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వస్తున్నారు. బాటనిలో మొక్కల పెరుగుదల, ఖనిజ పోషణపై ఉపయోగకర సూక్ష్మజీవుల ప్రభావం అనే అంశంపై రాజస్థాన్ లోని సన్ రైస్ యూనివర్శిటీలో మంగళవారం డాక్టరెట్ పట్టాను యూనివర్శిటీ డీన్ సభ్యులు అందించినట్లు ఆయన తెలిపారు. డాక్టరెట్ పట్టా అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ టీ. ప్రతాప్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్, అధ్యాపకులు, బాటని లెక్చరర్ కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డాక్టరెట్ చేసేందుకు ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సౌత్ జోన్ పోటీలకు డిగ్రీ విద్యార్థి కొట్నాక్ సచిన్ ఎంపిక

ఉట్నూర్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):

సౌత్ జోన్ ఇంటర్ కాలేజీఎట్ ఫూట్ బాల్ టోర్నమెంట్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో



చదువుకునే విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ టీ. ప్రతాప్ సింగ్, పీడీ అనిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 29,30, మంగళవారం వరంగల్ జిల్లా కేంద్రంలో ఇంటర్ కాలేజీఏట్ ఫూట్ బాల్ టోర్నమెంట్ జరిగిందనీ, ఈ టోర్నమెంట్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి క్రీడాకారులు పాల్గొనగా థర్డ్ ఇయర్ కి చెందిన విద్యార్థి కొట్నాక్ సచిన్ అత్యంత ప్రతిభ కనబర్చాడంతో సౌత్ జోన్ ఇంటర్ కాలేజీఎట్ ఫూట్ బాల్ టోర్నమెంట్ కి ఎంపికయ్యడన్నారు. ఈ టోర్నమెంట్ కి ఎంపిక కావడంతో ఆ విద్యార్థిని మంగళవారం కళాశాలలో అబినందించారు. విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ నర్సింగ్ రావు అధ్యాపకులు ఉన్నారు

## జాలం సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం

నార్నూర్ అక్టోబర్ 02(ప్రజా జ్యోతి )

బంజారా సమాజ దిక్సూచిగా నిలిచిన కీ.శే. జాలం సింగ్ గారి ఆశయాలను కొనసాగిద్దమని లిసర్వంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ లి అన్నారు. జాలం



సింగ్ గారి 83వ జయంతి నార్నూరు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లంబాడా సమాజంలో అయన జన్మించడం అదృష్టమని అన్నారు. సమాజానికి అయన చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పుష్కర్ జ్ఞానోబా, మాజీ జడ్పీటిసి కర్మన్కార్ బ్రిజు లాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, పాక్స్ ఇంచార్జీ చైర్మన్ సురేష్ ఆడే, యశ్వంత్ రావ్, శివాజీ పటేల్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్ చౌహాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే, ప్రణిత సుర్ సింగ్, అన్నాభావు సాటే కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్, బాలాజీ జాదవ్, సురేష్, బిక్కు చౌహాన్, ప్రేమ్ సింగ్ చౌహన్, సయ్యద్ ఖాసిం,విలాస్, షేక్ అహ్మద్, నూర్ సింగ్, సంజయ్ ఆడే, దేవిక బాయి, భారత్ టీచర్, అవినాష్ ఆడే, ముషబ్బి పాల్గొన్నారు.

# కుల వివక్షను నిర్మూలించడమే కెవిపిఎస్ లక్ష్యం

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం. దినకర్

కొమురం భీమ్ అక్టోబర్ 02 ప్రజా జ్యోతి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కొమరం భీమ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (కేవీపీఎస్) 26వ ఆవిర్భావం దినోత్సవన్ని జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం. దినకర్ జెండా ఆవిష్కరించిచడం జరిగింది సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంటరానితనం కుల వివక్ష కు వ్యతిరేకంగా కేవీపీస్ ఏర్పడిందన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాదిమంది కార్యకర్తలచే సర్వేలు అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు వందల సంఘాలను ఐక్యం చేసిందని అన్నారు ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘనచరిత్ర కెవిపిఎస్ సంఘానికి దక్కిందన్నారు 2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత గిరిజన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కెవిపిఎస్ అనేక సంఘాలు కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించింది అన్నారు మంచిర్యాల జిల్లాలో దళితులపైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రజిలేని పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి బాధితుల పక్షాన నిలబడిందన్నారు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని అనేక పోరాటాలు సర్వేలు నిర్వహించామన్నారు దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు కై పోరాడుతున్నామన్నారు కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని పరువు హత్యలను అరికట్టాలని ఉ ద్యమాలు నిర్వహించిందన్నారు చర్మకారులు డప్పు కళాకారుల సమస్యలు సాధన కోసం ఉ ద్యమించింది అన్నారు స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటిన నేటికీ గ్రామాల్లో పట్నాల్లో కుల వివక్ష విలాయతాండమౌతుందన్నారు వీటిని అరికట్టాల్సిన



పోలీసులు ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేవిపిస్ జిల్లా నాయకులు ప్రసాద్.రామయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు.రాజేందర్ డివైఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు టికనంద్.కార్తీక్ నాయకులు తిరుపతి.మనోహర్.నిఖిల్.శ్రావణి.శ్రీకాంత్.రాజు.మ ంజుల తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శనీయుడు మహాత్మా గాంధీ : గజానంద్ నాయక్

నార్నూర్ అక్టోబర్ 02(ప్రజా జ్యోతి )

స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి నడిపించిన మహాత్మా గాంధీ ఆదర్శనీయుడని లిసర్వంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ లి అన్నారు. నార్నూర్ మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు. మనకు స్వేచ్ఛ వాయువులను కల్పించిన ఏక్ నిత్యం స్మరించుకోవాలని అయన అన్నారు. భవిష్యత్తు తరానికి మహనీయుల గురించి తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పుష్కర్ జ్ఞానోబా, మాజీ జడ్పీటిసి కర్మన్కార్ బ్రిజు లాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, పాక్స్ ఇంచార్జీ చైర్మన్ సురేష్ ఆడే, ఎంపిడివో జవహర్ లాల్, పంచాయతీ సెక్రటరీ కుమ్ర మొతిరాం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఉర్వేత రూప్ దేవ్, యశ్వంత్ రావ్, మాజీ సర్పంచ్ రప్ దేవ్, శివాజీ పటేల్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్ చౌహాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే,ప్రణిత సుర్ సింగ్, అన్నాభావు సాటే కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్, బాబాఖాన్, ఫేరోజ్ ఖాన్, జాకీరుల్ల ఖాన్,



బాలాజీ జాదవ్, రాథోడ్ దిలీప్, చౌహాన్ సురేష్, బిక్కు చౌహాన్, ప్రేమ్ సింగ్ చౌహన్, సయ్యద్ ఖాసిం,విలాస్, షేక్ అహ్మద్, షేక్ హుస్సేన్,నూర్ సింగ్, రియజుద్దిన్, సంజయ్ ఆడే, దేవిక బాయి, భారత్ టీచర్, అవినాష్ ఆడే, ముషబ్బిర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సిర్పూర్ మండల పారిగాం గ్రామస్థులు

సిర్పూర్ టి ప్రజాజ్యోతి అక్టోబర్ 3

సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ నివాసంలో పారిగాం గ్రామనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోయాడ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పారిగాం గ్రామస్తులు డోర్కే సుధాకర్, అంబాదాస్, జాడే మల్లు,నక్క శంకర్, గ్యాణేష్ ,చిలుముల బాగ్య,నక్క రాధ



మరియు దాదాపు 20 మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య,మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి,మార్కెట్ కమిటీ సభ్యులు సమీర్,సిర్పూర్ మాజీ జడ్పీటీసీ రామ్ నాయక్ మరియు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగని అక్రమ ఇసుక రవాణా

### పట్టించుకోని అధికారులు.. మైనింగ్ అధికారుల అలసత్వం

సిర్పూర్ టి ప్రజాజ్యోతి అక్టోబర్ 3

కొంరమ%శీ%భీమ్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని పారిగాం వాగులోనుండి నిత్యం వందల సంఖ్యలో అక్రమంగా పక్క రాష్ట్రం అయిన మహారాష్ట్రకు ఇసుక రవాణా జరుగుతుంది. రాష్ట్ర



ప్రభుత్వము ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం తరలిస్తున్నట్టే ఇసుక కూడా తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. వాగులో ఇసుక తవ్వకాలు జరపడం వలన నీటి మట్టం అడుగంటి వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు లేక పోలేదు కొందరు మాత్రమే అక్రమంగా డబ్బు సంపాదించడం ఎలా అని ఇలాంటి అక్రమాలకు ఒడిగడుతున్నారు. ఉచితంగా లభించే ఇసుక ను డబ్బుగా మార్చుతున్నారు. వారికి తగ్గట్టుగానే అధికారులు



వ్యవహరించడం గమనార్హం ప్రభుత్వానికి ప్రజలు కట్టే అన్ని రకాల రుసుములతో (సొమ్ముతో) ప్రతి నెల జీతం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు అధికారులు నిజాయతీగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తే ఎక్కడ కూడా అక్రమాలకు తావుండదని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారస్తున్నారు అధికారుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని పలువురు అనుకుంటున్నారు. మైనింగ్ అధికారుల పర్యవేక్షణ కూడా ఇందుకు ఒక కారణం అని గ్రామస్థులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

సిర్పూర్ టి ప్రజాజ్యోతి అక్టోబర్3

మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో బుధవారం గాంధీ



జయంతిని పురస్కరించుకొని తహసీల్దారు అర్ శ్రీనివాస్ గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి,అహింసలను ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గాంధీ: జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):

శాంతి, అహింసలను ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా సమీకృత కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ శాంతి, అహింసలను ప్రపంచానికి చాటి చెప్పిన మహొన్నత వ్యక్తి గాంధీ అని,స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాన్ని శాంతి మార్గంలో నిడిపించేందుకు గాంధీ ప్రముఖ పాత్ర వహించారు అని అన్నారు. సత్యం,అహింస మార్గాలను తాను స్వయంగా ఆచరించి మార్గదర్శకుడు అయ్యారని తెలిపారు. సహాయ నిరాకరణ ఉ ద్యమం,స్వదేశీ వస్త్ర ధారణ,ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలను శాంతియుత వాతావరణంలో నడవడానికి గాంధీ ముందు వరుసలో ఉన్నారు అని తెలియజేశారు. ఇలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలు భావితరాలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి అని అన్నారు. మాయనీయుడు ఆచరించిన నియమాలు ఆచరణ నియమని,ప్రతి ఒక్కరూ వారు చూపిన మార్గంలో నడవాలని జిల్లా



కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బెల్లంపల్లి టౌన్ యూత్ అధ్యక్షులుగా సబ్బని అరుణ్ నియామకం

బెల్లంపల్లి, అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ మరియు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ మరియు మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య





ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ గా సబ్బని అరుణ్ ని నియంంచడం జరిగింది,ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,కోఆప్షన్ మెంబర్ షేక్ వాజిద్ , టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నూనెటి సత్యనారాయణగారు, మైనార్టీ టౌన్ నాయకులు ఖలీల్ భాయ్,పాషా ,నాయకులు అంజి,విజయ్, నాగరాజు,దాగం చరణ్ రంగం మహేష్, సంబోజి సురేష్, కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు

## నేర ప్రవృత్తిని మాని సక్రమ మార్గంలో పయనించాలి

### తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి

బెల్లంపల్లి, అక్టోబర్ 02(ప్రజా జ్యోతి)

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ (ఐపీఎస్).ఐజి



ఆదేశానుసారం మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ (ఐపీఎస్) బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సూచనల మేరకు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తాండూర్ పోలీసు సర్కిల్ ఆవరణలో పాత నేరస్తులు, రౌడీషీటర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేర ప్రవృత్తి మానుకొని సన్మార్గంలో నడవాలని దీని ద్వారా కుటుంబంలో వెలుగులు నిండుతాయని మీ పిల్లల భవిష్యత్తు కూడా మంచి మార్గంలో వెళ్లే అవకాశం ఉంటుందన్నారు .

తెలిసి తెలియక జరిగిన కొన్ని సంఘటనలతో జీవితాల్లో చీకటి నింపాయని మళ్లీ వెలుగుల వైపు వెళ్లేందుకు తమ పోలీసు శాఖ తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు .పోలీసు శాఖ వారి సూచనలు పాటించకుండా పాతదారిలో వెళితే మాత్రం క్షమించేది లేదని చట్టపరమైన చర్యలు ఉ ంటాయని పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా.. వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉ ంచుకుని.. జీవితంలో మారాలని హితవు చెప్పారు. రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను కూడా నాశనం చేస్తుందన్నారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీ షీట్ రికార్డ్‌లో వారు చేసే మంచి పనులు కూడా ఎంటర్ చేస్తామన్నారు. పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు. గతాన్ని మరిచిపోయి.. మారిన మనసుతో ముందడుగు వేయాలని ఈ సందర్భంగా సిఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్ఐ గంగారాం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సిర్పూర్ మండల దుబ్బగూడం గ్రామస్థులు

సిర్పూర్ టి ప్రజాజ్యోతి అక్టోబర్ 3

సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ నివాసంలో దుబ్బగూడం మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దుబ్బగూడం గ్రామస్తులు సలుగురే వినోద్,కృపరే సంతోష్ ,మహేష్ ,జునగరే పత్రు ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య,మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి,మార్కెట్ కమిటీ సభ్యులు సమీర్ మరియు సిర్పూర్ మాజీ జడ్పీటీసీ రామ్ నాయక్ మరియు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాంధీజీ సత్యం,అహింస మార్గమే ఆదర్శం

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

-మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం

- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ అక్టోబర్ 2( ప్రజా జ్యోతి ప్రతినిధి) గాంధీజీ సత్యం,అహింస మార్గమే నేటికి ఆదర్శం, జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని, ఆయన జీవితం అందరికీఆదర్శనీయమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లు



అన్నారు. బుధవారం అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. గాంధీజీ సత్యం,అహింస మార్గమే నేటికి ఆదర్శం,అహింసను ఆయుధంగా చేసుకుని ఎన్నో ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను స్వాతంత్ర్యం కోసం ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు.ప్రతి ఒక్కరికి గాంధీజీ కలలు కన్న ఆశయ సాధనకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ గారి మార్గం అనుసరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.నేడు మనం స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామంటే మహాత్మాగాంధీ లాంటి నిస్వార్థ నాయకులవల్లే నన్నారు. హింసాయుత ఉద్యమాలు చేసేవారు గాంధీజీ మార్గాన్ని అనుసరించాల్సినఅవసరముందన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పనా, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు బాబురావు, సునీందర్, నిజాముద్దీన్, పద్మ, ప్రముఖులు భూదానం సుబ్బారావు పాత్రికేయులు కందికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా సమాజ సేవకులకు సన్మానం

గద్వాల అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి): గద్వాల జిల్లాలో వివిధ రంగాలలో సమాజానికి ఉత్తమ



సేవలు అందించినందుకు గాను గాంధీ జయంతి సందర్భంగా నలుగురు కార్మికులకు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కలెక్టర్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించినారు.వీరిలో సైదమ్మ మున్సిపల్ స్వీపర్, హరి ప్రసాద్ కామాటి మున్సిపాలిటీ గద్వాల్,శ్రీదేవి ఆశ వర్కర్ అర్బన్ హెల్త్ సెంటర్ గద్వాల,శ్రీలక్ష్మీదేవి ఔట్ రిచ్ వర్కర్,బాలల రక్షణ భవనం గద్వాల (ఈమె బాలల హక్కుల రక్షణ మరియు చైల్డ్ లేబర్ బాల్య వివాహాల నిర్మూలకు)ఎంతగానో కృషి చేసింది.

## భారతజాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల అక్టోబర్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి): సత్యాగ్రహమే ఆయుదంగా,అహింసా మార్గంలో పోరాడి భారతజాతికి స్వేచ్ఛ,



స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీజీ 155వ,జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి,అలాగే రాజీవ్ మార్గ్ లో గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జాతిపిత మహాత్మా గాంధీ "అహింస"సత్యాగ్రహ సిద్ధాంతాలతో భారత స్వాతంత్ర్యం కోసం శాంతియుతమైన మార్గంలో పోరాడిన యోధుడని అన్నారు. దారిద్రియ నిర్మూలనకు,సామాజిక సమానత్వం కోసం కృషి చేసారని, దేశ స్వాతంత్ర్య సాధనలో వారి పాత్ర కీలకమని గాంధీజీ సేవలను అయన కొనియాడారు. మహాత్మా గాంధీ జీవితం, ఆలోచనలు అందరికీ స్ఫూర్తిదాయకమని,ప్రతి ఒక్కరూ అహింస,సత్యం, ప్రేమ మార్గంలో గాంధీజీ అడుగుజాడలలో ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అలాగే జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్,జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ, ఏ.ఓ.వీరభద్రప్ప,తహసీల్దార్ మల్లికార్జున్,జిల్లా అధికారులు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ భవన్ లో గాంధీ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 02:

జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వేపల్లి రాధాకృష్ణ భవన్లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతిని పురస్కరించుకుని మహాత్మా



గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ గాంధీ మార్గం అనేది నాలుగు అక్షరాల పదం కాదని,నాలుగు అక్షరాల అగ్నిపదమని నమ్మిన సిద్ధాంతాల పట్ల నిబద్ధతే ఆయనను మహాత్ముడిని చేసిందని, ఈరోజు మహాత్మా గాంధీ సందేశాన్ని అందరికి చేరవేయడంతో పాటు శాంతి సహనం పెంపొందించుకోవాలన్న భావనను వ్యాపింప చేయాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించిందని, హింసను విడనాడి అహింసాత్మకంగా విజయం సాధించవచ్చని మహాత్మా గాంధీ నిరూపించాడని అన్నారు.అదేవిధంగా సంవత్సరాల తేడా ఉన్న ఇదే రోజు జన్మించిన మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జీవితం ఆదర్శవంతమైన జీవితమని అందరికీ ఆయన ఆచరణీయమని అన్నారు.అనంతరం విశ్రాంత ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఇండోర్ గేమ్స్ లో విజయం సాధించిన వారికి క్లాస్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసులు,రాఘవేందర్ లు బహుమతులు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్,యుగంధర్ రెడ్డి,వెంకట్ శెట్టి,పాండురంగయ్య,నరసయ్య,పాండు,ప్రభాకర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన నీలి శ్రీనివాస్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 02: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కోదండపురం గ్రామంలో గత రెండు రోజుల క్రితం మాజీ ఎంపీటీసీ శేషన్న కుమారుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అడివి



రాముడు మరణించారు.విషయం తెలుసుకొన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే
ఛత్తీస్ ఘడ్ ఇంఛార్జి ఎస్ ఎ,సంపత్ కుమార్. ఆదేశాల మేరకు నూతన గద్వాల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ అడవిరాముడు భార్యకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు కుటుంబాన్ని పార్టీ పరంగా అని విధాలుగా ఆదుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్. యాదవ్ మరియు ఉపాధ్యక్షుడు కొండేరు వెంకటేష్ యాదవ్. అల్లంపూర్ వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుక్మానందరెడ్డి.భజరన్న పుల్లారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరసింహ నాయుడు.బజారన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటో,క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 02:

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు గుంటూరి




నరసింహ రెడ్డి డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని కుమ్మెర ఆటో స్టాండ్ వద్ద ఆటో క్యాబ్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ మోటారు రంగా సమస్యల పరిష్కారం కోసం 1969 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా ఆటో రిక్షా డైవర్స్ యూనియన్ స్థాపించడం జరిగిందని ఈ యూనియన్ అప్పటినుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో విస్తరించి 2001 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాపిత ఆటో ప్రైవేట్ మోటారు రంగా ఫెడరేషన్ గా ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో మోటారు రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. రెండు వేల ఒకటి నుండి జేఏ సీనియర్ ఏర్పాటు చేసి ఏఐటిసి నాయకత్వాన ఆటో డ్రైవర్లకు ఏ సమస్య ఎదురైనా ముందుగా ఎదిరించి పోరాడేది ఏఐటిసి మాత్రమేనని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని ఆటో కాపీ డ్రైవర్లకు సంవత్సరానికి 12000 ఇవ్వాలని,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమండ్చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆటో,క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 02:

జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహాత్మా




గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడైన మహాత్మా గాంధీ ఎన్నో తెలివితేటలతో భారతదేశానికి స్వాతంత్రం తెచ్చారని,ముఖ్యంగా యువత మహాత్మా గాంధీ యొక్క సేవలను గుర్తు చేసుకుంటూ గాంధీ అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సీ.హెచ్.రామేశ్వర్ డిఎస్పీ శ్రీనివాస్,సిఐ కనకయ్య,ఆర్ ఐ జగన్,ఆర్ ఎస్ ఐ గౌస్ పాషాతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ - 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో




ఎన్ సిసి యూనిట్, ప్రభుత్వ బాలుర పాఠశాల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ - 2%ఎ% రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ట్రైనీ కలెక్టర్ గరీమా నరులా పాల్గొని యాంటి డ్రగ్స్ 2కే రన్ కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. మినీ ట్యాంక్ బండ్ నుండి కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు విద్యార్థులు 2కే రన్ నిర్వహించారు. 2కే రన్ కార్యక్రమం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునవలసిన యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మన కుటుంబంలో ఎదిగే పిల్లలు తప్పుడు దారి ఎంచుకుంటుంటే ఖండించవలసిన బాధ్యత తల్లిదండ్రులదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టా సురేష్, కావాలి తాయప్ప, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వెంకటేష్ శెట్టి,రమేష్ శెట్టి,విష్ణువర్ధన్ రెడ్డి, రాజేశ్వరి, శ్రీవాణి, ఈశ్వర్, నరేష్,పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7 నుంచి 29 వరకు సదరన్ క్యాంపులు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 02:

నాగర్ కర్నూల్ జిల్లాలో అక్టోబర్ 7 నుంచి 29 వరకు సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సదరం క్యాంపుకు వచ్చేవారు అక్టోబర్ 3 నుంచి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.అక్టోబర్ 8,15,22,29 తేదీలలో శారీరక దివ్యాంగులకు,16,23 తేదీలలో వినికిడి లోపం ఉన్నవారికి,7,23 తేదీలలో కంటి చూపు లోపం ఉన్నవారికి జిల్లా జనరల్ ఆసుపత్రిలో సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 02:

అలంపూర్ మార్కెట్ యార్డు ప్రాంగణంలో మంగళవారం రోజున మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి



ఘనంగా నివాళులు అర్పించిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి ఉప్పరి దొడ్డప్ప మరియు వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శనగపల్లి రుక్మానందరెడ్డి, మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీకాంత్,మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## శ్రీరామ వెల్ఫేర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 02:

గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని శ్రీరామ సేవా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం సొసైటీ కార్యాలయంలో బాపూజీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల




మాలలు వేసి గాంధీ జయంతిని జరుపుకున్నారు.ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు తీగల భాస్కర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని హింస ఎప్పటికీ గెలవదని అహింసా పద్ధతిలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గొల్ల దాసరి నిరంజన్,గుర్రం శ్రీనివాసులు,ఏటిగడ్డ శ్రీనివాసులు,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎం పీ డీ వో కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు,ఎంపీ డి ఓ.కోటేశ్వర్,భరత్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు,కార్యాలయ సిబ్బంది మహాత్మా గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో గాయత్రి హెూమం

నాగర్ కర్నూల్ప్రజా జ్యోతి అక్టోబర్ 02:

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో పితృ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శాస్త్రోక్తంగా తిలతర్పణాలు ఘనంగా నిర్వహించారు.దొడ్ల లక్ష్మారెడ్డి సృజన,కమతం భూపాల్ రెడ్డి భార్గవి దంపతులచే ప్రత్యేకంగా సహస్ర వేదమంత్రోచరణాల మధ్య శాస్త్రోక్తంగా సహస్ర గాయత్రి యజ్ఞం నిర్వహించారు.అనంతరం ప్రత్యేక హెూమగుండం ఏర్పాటు చేసి అందులో ఇతరులకు చెందేటట్లు ఆహార పదార్థాలను విడివిడిగా ప్రతి ఒక్కరూ సమర్పణ చేశారు.పాల్గొన్న భక్తులందరికీ సామూహిక భోజనాలు అన్నదాన సత్రంలో వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దొడ్ల నారాయణరెడ్డి,ఈశ్వరయ్య,మిడిదొడ్డి శివశంకర్, దొడ్ల ఈశ్వర్ రెడ్డి,రామ్మోహన్,విజయ్ కుమార్, తాళ్ల యాదగిరి,స్వామి,విద్యార్థులు,భక్తులు పాల్గొన్నారు.





# బచ్చన్నపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**బచ్చన్నపేట అక్టోబరు 02(ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల. బాల్ రెడ్డి. సీనియర్ నాయకులు నల్లగోని. బాలకిషన్ గౌడ్,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి , సీనియర్ నాయకులు అల్వాల ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు జాతిపిత మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గాంధీ జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజి చిత్రపటానికి అధికారులతో కలిసి ఎస్పీ పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించిన ఘనత గాంధీదేనన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శివ, సీసీ ఫసియొద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వయో వృద్దులకు అండగా నిలవాలి

*** వారిని ప్రేమతో, గౌరవంగా చూసుకోవాలి**

**ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు**



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 2 .** వయస్సు పైబడిన పెద్దలను ప్రేమతో గౌరవంగా చూసుకోవాలని, వారికి అండగా నిలవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్. రామచంద్రా రావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధాశ్రమంలో బుధవారం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జడ్జి గారు మాట్లాడుతూ పెద్దవయసు వారు ప్రేమ, మర్యాద, ప్రశాంతతిని, తప్ప ఏమి ఆశించరు అని అన్నారు. వారి ఆరోగ్యం బాగుండాలంటే మానసిక ప్రశాంతతని, మనో ధైర్యాన్ని అందించాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి రోజున పెద్ద వయస్సు వారితో గడపడం వారితో మనస్సు విప్పి మాట్లాడటం సంతోషంగా ఉందని జడ్జి గారు అన్నారు. వయోవృద్ధుల ఆరోగ్యం బాగుండాలనే మంచి ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మంగళపల్లి రాజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ సంపత్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు శైలజ, పారా మెడికల్ సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల సేవలు మరువలేనివి

**ఇనుగుర్తి అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):** మన సాధారణ నిజ జీవితంలో ఆహారం, ఇల్లు,వస్త్రం లేకుండా ఎలాగైతే ఉండలేమో ప్రస్తుత జీవన విధానానికి విద్యుత్ కూడా అంతే ముఖ్యంగా మారింది.సామాన్యంగా ఇళ్లలో ఒక ఐదు నిమిషాల విద్యుత్ అంతరాయం కలిగితే జనాలంతా కరెంటు వాళ్ళుకు ఏమైంది ఉన్నారా పోయారా అని చివాట్లు పెడుతుంటారు.అలాంటిది ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవలే అత్యధిక వర్షపాతం నమోదై చెరువులు,వాగులు,వంకలు ఉధృతంగా ప్రవహించడంతో భారీ వరద ప్రవాహానికి గురై విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ తీగలు తెగిపోయిన కూడ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా రాత్రి పగలు తేడా లేకుండా భారీ వర్షంలో నిర్విరామంగా శ్రమించి ఎప్పటికప్పుడు పడిపోయిన విద్యుత్ స్తంభాలను,తెగిపోయిన విద్యుత్ తీగలను సరిచేస్తూ విద్యుత్ అంతరాయం కలగకుండా గ్రామ ప్రజలందరికీ నిరంతరం విద్యుత్తును సరఫరా చేసి తమ కర్తవ్యాన్ని విధిగా నిర్వర్తించిన ఇనుగుర్తి లైన్మెన్ యశ్వంత్, జూనియర్ లైన్మెన్ అంబేద్కర్ మరియు సిబ్బంది దేవులపల్లి యాకయ్య,మాలోత్ రమేష్ లను గ్రామ ప్రజలు అభినందించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి,కేసముద్రం ఎంపీఓ హరి ప్రసాద్ బుధవారం జరిగిన గ్రామసభలో లైన్మెన్ యశ్వంత్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# మండాలన్ని సాధించింది మేమే..కార్యాలయాలు తెచ్చేది మేమే...

- మేచురాజుపల్లి గ్రామస్థులతో గెజిజ్ పై స్టే ఇప్పించింది బిఆర్ఎస్ నాయకులే
- కురెల్లి సతీష్.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
- ఏడు సంవత్సరాలు ఉద్యమాల ఉసురు పోసుకున్నారు
- మండలం గురించి మాట్లడితే మొఖం చాటుకునే నాయకులు,మండలం గురించి మాట్లాడుతున్నారా...?
- చిన్నాల కట్టయ్య.జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



**ఇనుగుర్తి అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):** ఇనుగుర్తి మండలాన్ని ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి చెందుతుందని తానే మండలాన్ని కాలుకు బలపం కట్టుకోని మండలాన్ని సాధించానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పతంలో నడవడంలేదని, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడం లేదంటూ చేసిన వాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెల్లి సతీష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కురె ళ్ళి సతీష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్ట య్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ మాట్లాడుతూ అయ్యా ఇనుగుర్తి ఉద్యమం ఉధృతం కావడంతో మీరు రాజకీయ జీవితం శూన్యం అయిపోతుందని భావించి మండ లాన్ని అంశమును నాన బెట్టి ఉద్యమ కారుల ఉసురు పోసు కోని,అనేక కేసులు నమోదు చేయించి 9 సంవత్సరాలు ఉద్య మకారులను కోర్టు చుట్టూ తిప్పి తప్పని పరిస్థితుల్లో మండ లాన్ని ప్రకటించారన్నారు.మండలం గురించి మాట్లాడితే మో కం చాటుకునే నాయకులు కూడా మండల కార్యాలయాల గురించి మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారు.ఏడు గురు ఎంపిటిసిలతో మేచురాజుపల్లిని కలుపుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.కాని తిరిగి అదే బిఆర్ఎస్ నాయకులు మెచురాజుపల్లి గ్రామం మండలంలో కలవకుండా ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ పై స్టే తీసుకొచ్చి మొండి చేయి చూపించారు.మరి కొన్ని రోజుల్లో స్టే తిరస్కరిస్తారని,తిరస్కరించిన వెంటనే మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు.మండలంలో తహశీల్దార్,వ్యవసాయ శాఖ, విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశామని అతి త్వరలో పోలిస్ స్టేషన్ కూడా ఎర్పాటు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఎమ్మెల్యే మురళి నాయక్ ఉపాధి హామీ పథకం క్రింద కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. మండలాన్ని కోట్లాడి సాధించామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం మీ రాజకీయ పబ్బం కోసం అవకులు చేవాకులు చేయడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొట్టం మహేందర్,తమ్మడపల్లి కుమార్,రాము, నాగెల్లి సుధీర్,మురళి,చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాల రథసారథి కెవిపిఎస్



- జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య
- ఘనంగా 26వ వసంతాల ఆవిర్భావ దినోత్సవం...

**మరిపెడ,అక్టోబర్02 (ప్రజా జ్యోతి)** సామాజిక ఉద్యమాల రథసారథి కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) అని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య అన్నారు.బుధవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో మరిపెడ,సీతారాంపురం,మండలంలోని అబ్బాయి పాలెం, గాలివారిగూడెం, ఎడ్జెర్ల,వెంకంపాడు, తదితర గ్రామాలలో కెవిపిఎస్ 26వ వసంతాల ఆవిర్భావ సందర్భంగా కెవిపిఎస్ జండాలను ఆవిష్కరించారు. అబ్బాయిపాలెం గ్రామంలో జరిగిన సభలో లచ్చయ్య మాట్లాడుతూ అంటరానితనం మహా నేరమని గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆత్మగౌరం.. సమానత్వం.. కుల నిర్మూలన.. లక్ష్యంగా కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నామని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆ నాటి చంద్రబాబు పాలనలో కుల దురహంకారం పేచ్చరేగిపోయిందని గ్రామాలలో దళితులను రచ్చబండల వద్ద కూర్చొని ఇవ్వకుండా తాగటానికి మంచి నీళ్లు ఇవ్వకుండా అడుగడుగునా అవమానాలు గురి చేసిన సంఘటనలు అనేక ఉన్నాయన్నారు. ఆనాటి అసమానతల నుండి పుట్టిం దే పోలికేక కెవిపిఎస్ అన్నారు.జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం,కమిషన్ చైర్మన్, ప్రతి గ్రామంలో స్మశానవాటికలు కావాలని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, పోరాడి అనేక జీవోలు సాధించుకున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా నేటికీ దళిత మహిళల పైన దాడులు దౌర్జన్యాలు వేధింపులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అంతేగాక బిజెపి అధికారంలోకి వచ్చినంక దళితుల పైన ఎస్సీ,ఎస్టీ,బీసీ అట్టడుగు వర్గాల ప్రజల పైనభౌతిక దాడులకు పాల్పడుతుందని విమర్శించారు.భారత రాజ్యాంగాన్ని మార్చి పేదలకు రిజర్వేషన్ సౌకర్యం లేకుండా చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మనువాదులు పెట్రేగి పోతున్నారు. మనువాదాన్ని మట్టి పెట్టాలని సామాజిక న్యాయం దక్కాలని కెవిపిఎస్ దేశవ్యాప్తంగా అన్ని దళిత సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు మల్లెపాక విజయ్, మండల ప్రధాన కార్యదర్శి తప్పట్ల విజయ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గోపి రమేష్,కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, బాష్పంగు వికాస్, స్వామి,మండల సహాయ కార్యదర్శి చింతా వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కోశాధికారి జనక సైదులు,వ్యవసా కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి జినక ఎర్ర వెంకన్న,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జిన్న ప్రసాద్, జినక ఉదయ్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు జినక రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

# ప్రజలందరికీ పోలీసు సూచనలు



**భీముదేవరపల్లి అక్టోబర్ 2 ప్రజా జ్యోతి....** దసరా సెలవులు మొదలయ్యాయి . బతుకమ్మలు మొదలైనవి కావున మహిళలు అందరూ పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడటానికి వస్తారు. బుధవారం ముల్కనూర్ సాయిబాబు, వంగర ఎస్సై దివ్య ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం గ్రామాలలో, పట్టణాలలో, పండుగల సందర్భంగా మహిళలు ఒక దగ్గర గుమ్మి కూడటం జరుగుతుంది. కావున చైన్ స్నాచింగ్ జరిగే అవకాశం ఉన్నందున ధరించిన నగలపట్ల అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. సెలవులు మొదలు కావడం వల్ల చాలా వరకు ఊరికి వెళ్తున్నారు. ఇంటికి తాళాలు వేసి విలువైన నగదు గాని, బంగారం గాని ,విలువైన వస్తువులు గాని, ఇంటిలో పెట్టుకొని వెళ్ళరాదు. బస్టాండ్ ఏరియా, రైల్వే స్టేషన్ ఏరియా, రద్దీ ఉన్న ప్లేస్లలో నేరాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రయాణాలలో విలువైన వస్తువుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలందరినీ అప్రమత్తం ఉండాలన్నారు.వీలును బట్టి రద్దీ ఉన్న ఏరియాలో బ్యానర్లు లేదా అనౌన్స్మెంట్ పెట్టగలరు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే 100 కు కాల్ చేయగలరని అందరికీ ఇట్టి విషయాన్ని ఆ గ్రామాలలో తెలియజేయాలని కోరారు. గ్రామాలలో అందరూ సీసీ కెమెరాలు అమర్చుకోవాలని విజ్ఞప్తి. ఇతర రాష్ట్రాల నుంచి దొంగలు వస్తున్నారు, దొంగతనాలు చేస్తున్నారు ,వెళ్తున్నారు. రద్దీ ఉన్న స్థలాలు పిక్ పాకెట్లు, మహిళలు కావచ్చు, పిల్లలు కావచ్చు ,మగవారు కావచ్చు, వారు కూడా తిరుగుతుంటారు. జాగ్రత్త మీ పిల్లల్ని జాగ్రత్త చూసుకో గలరు మీయొక్క విలువైన వస్తువులను మీ ఆభరణాలను జాగ్రత్తగా చూసుకోగలరు తెలియజేశారు.

# తొర్రూరులో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొర్రూరు, అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకతగా నిలిచే బతుకమ్మ వేడుకను సాంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తూ తొర్రూరు.మండల కేంద్రంలో మహిళలు బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభించారు . మహాలయ అమావాస్య రోజుఎంగిలి పూల బతుకమ్మ తో మొదలయ్యే ఈ బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు ఘనంగా కొనసాగి సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. మహిళలు బతుకమ్మ ఘ నంగా వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి సుందరంగా అలంకరించారు. మండల కేంద్రంలోని పెద్దచెరువు ప్రధాన కూడళ్లలో బతుకమ్మ పాటలతో, కోలాటం ఆటలతో సందడి చేశారు.



# ఇసుక లారీలను నియంత్రించాలని ఎస్ఐకి వినతిపత్రం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఏటూరు నాగారం, అక్టోబర్ 2, (ప్రజా జ్యోతి)** ఇసుక లారీల విషయం లో ట్రాఫిక్ నియంత్రణ చెయ్యాలని పోలీస్ శాఖ అధికారి ASP శివమ్ ఉపాధ్యాయ మరియు సి.ఐ శ్రీనివాస్ గార్లు అందుబాటులో లేనందున ఎస్.ఐ గారికి వినతి పత్రం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఎస్ ఐ గారికి వినతిపత్రం అందజేసి, సంభాషిస్తూ... ఏటూరునాగారం, మంగపేట మండలాలలో ఎటువంటి ఇసుక క్వారీలు లేవు అయినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చినటువంటి అనుమతితో నేటికీ కొనసాగుతున్న ఇసుక క్వారీలు మణుగూరు భద్రాచలం, వాజేడు వెంకటాపురం వైపు నడుస్తున్న ఇసుక క్వారీ లారీలు ఏటూరునాగారం వైపు నుండి వెళ్లవద్దని భద్రాచలం,మణుగూరు వైపు నుండి వస్తున్న లారీలను వరంగల్, నర్సంపేట వైపు తరలించాలని అదేవిధంగా ఇల్లందు,వాజెడ్, వెంకటాపురం వైపు నుండి వస్తున్న లారీలను కూడా నర్సంపేట, వరంగల్, హనుమకొండ వైపు నుండి తరలించి ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఇసుక లారీల ద్వారా అంబులెన్స్ మరియు వివిధ ప్రయాణికులకు ఇబ్బంది వాటిల్లుతుంది కావున ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సోషల్ మీడియాలో మంత్రి సీతక్క గారి పై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్,మండల నాయకులు ఎండీ సలీం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు ఎండి సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల కోఆర్డినేటర్ గీకూరు భాగ్య ,బంటు ఉదయ మణిబోతుల మంజుల,శివాలయం కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్,మండల నాయకులు ఉమ్మనేని రమేష్,పడిదాల హన్మంత్, నెగరికంటి ముతేష్,సర్దార్ ఫాషా,కొప్పుల శ్రీనివాస్,వెలగందుల మాధవ్, పొలాబోయిన గోపాల్, చౌలం వికాస్, చెన్నై రాంబాబు, గంపల శివ, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, సింగిరెడ్డి శ్రీరాములు, ప్రశాంత్, కూరపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పితృ అమావాస్య వేడుకలు

**భీమదేవరపల్లి అక్టోబర్ 2 ప్రజా జ్యోతి....** ఘనంగా పితృ అమావాస్య వేడుకలను మండలంలో బుధవారం మండలంలోని కొత్తకొండ, చంటయ్యపల్లి, ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్ ,మల్లారం, తోపాటు అన్ని గ్రామాలలో పితృ అమావాస్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని ప్రజలు తమ పితృదేవతల పేరిట బ్రాహ్మనులకు బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర వస్తువులు అందజేసి పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. బ్రాహ్మనులకు బియ్యం, ఇతర సరుకులు అందిస్తే తమ పితృ దేవతలకు అందించినట్లు బావిస్తారు. దీంతో అన్ని గ్రామలలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి గ్రామాలలోని పూజారులకు సమర్పించారు. ఈ అమావాస్యను సర్వపితృ అమావాస్య, పెత్తర అమావాస్య, మహాలయ అమావాస్య అని కూడా పిలుస్తారు. తిథి ప్రకారం పితృలకు నైవేధ్యాలు పెట్టలేనివారు ఈరోజు పెడతారు. ముఖ్యంగా ఈరోజుల్లో మన పెద్దలు భూమిపై సంచరిస్తారని, మనల్ని ఆశీర్వదించడానికి వస్తారనే నమ్మకం ఉంది. ఈ 15 రోజులు పితృల కోసం కేటాయిస్తారి వేధ పండితులు వెల్లడించారు. పితృ అమావాస్య, గాంధీ జయంతి వేడుకలు ఒకే రోజు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడినప్పడికి అమావాస్య వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.

# ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి, గాంధీ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 2 ప్రజా జ్యోతి...** ఘనంగా గాంధీ జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి లను మండలంలో నిర్వహించారు. బుధవారం గాంధీ జయంతి పురస్కరించుకొని మండలంలోని కొత్తకొండలో గల గాంధీ విగ్రహానికి పార్టీలకతీతంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, గ్రామస్తులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతిని పురస్కరించుకొని వారిని గుర్తు చేసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచ శాంతి కొరకు గాంధీ చూపిన మార్గాన్ని ఎన్నుకొని సత్యమేవ జయతే, అహింస పరమో ధర్మ శాంతి మార్గం ద్వారా ప్రేమాభిమానాలు పొందాలని కోరారు, గాంధీ జయంతి పురస్కరించుకొని మండలాల్లోని గ్రామపంచాయతీ సిబ్బంది నీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పుర ప్రముఖులు, పలు పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

*** రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ**

**ఏటూరునాగారం, అక్టోబర్02, (ప్రజా జ్యోతి)** ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం పెద్దలు,సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, సత్యం, అహింస, న్యాయం వంటి మహాత్మ గాంధీ యొక్క విలువలను స్మరించుకున్నారు.గాంధీ యొక్క అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి, శాంతి, సమానత్వం, అహింస, ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక వైద్యశాల లోని ఇన్ పేషంట్ లకు,గర్భిణులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్ రాకేష్, అధ్యక్షుడు బచ్చు సతీశ్ ప్రధాన కార్యదర్శి గంజి రమేష్ కోశాధికారి గుంత రమేష్ పెద్దలు గంజి స్వామి బచ్చు సత్యనారాయణ వెళగందుల మాధవ్ బోలుసాని గౌరీ శంకర్ సందీప్, శేఖర్,గుండా రాజు ,శివాలయం చైర్మన్ మడుగురి ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు బచ్చు స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు

చింతపల్లి అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)
అక్టోబర్ 2న గాంధీ జన్మించిన రోజు. భారతదేశంలో గొప్పగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



బుధవారం చింతపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలోనూ గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యదర్శులు జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయల ముందు గాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. పలువురు మాట్లాడుతూ దేశ స్వతంత్ర సమరంలో ఆయన పోషించిన పాత్ర ఆహింసా మార్గంలో చూసిన దారి అందరికి ఆదర్శనంగా నిలిచాయని కొనియాడారు.నేటి యువత పితామహుడి ఆశయ సాధనకు ప్రతి పౌరడు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

## ఘనంగా గాంధీ జయంతి కార్యక్రమం

మునగాల అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):
మునగాల మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ కార్మికుల సమావేశ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నారగాని కృష్ణవేణి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలు వేసి



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి తో పాటు, ఉపాధి హామీ మ్యాట్లు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు

గుండాల అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి) అక్టోబర్ 2న గాంధీ జన్మించిన రోజు భారతదేశంలో గొప్పగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం గుండాల మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలోనూ గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యదర్శులు జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయల ముందు గాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు
స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో యువత నడవాలని పలువురు సూచించారు దేశ స్వతంత్ర సమరంలో ఆయన పోషించిన పాత్ర ఆహింసా మార్గంలో చూసిన దారి అందరికి ఆదర్శనంగా నిలిచాయని కొనియాడారు.నేటి యువత పితామహుడి ఆశయ సాధనకు ప్రతి పౌరడు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

## ఆర్థిక సాయం అందచేసిన క్లాస్ మేట్స్

గుండాల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :
మండల కేంద్రంలోని వెల్మజాల గ్రామంలో కొమ్మగాళ్ల కుమార్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు కొమ్మగాళ్ల రాజయ్య కుటుంబం అయిన కొమ్మగాళ్ల కుమార్ కి తన పదవ తరగతి 2006-2007 బ్యాచ్ 14,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



# శాఖాపురంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

-గాంధీ జయంతి నాడు విధులకు హాజరుకాని పంచాయతీ సిబ్బంది...!!
-పంచాయితీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శి

నిడమనూరు,అక్టోబర్ 02(ప్రజాజ్యోతి):
మండలంలోని శాఖాపురం గ్రామపంచాయతీ వద్ద మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చిత్ర పటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు . ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లింగయ్యమాట్లాడుతూ గ్రామసభ ముఖ్య ఉద్దేశం గ్రామంలో మరుగుదొడ్లుల లేనివారికి మురుగు దొడ్డు నిర్మించుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగయ్య సూచించారు.అక్టోబర్ 02నుంచి ఉపాధి హామీ పథకంలో 266రకాల పనులకు కూలీలు , రైతులు లు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది ముగ్గురు ఉండగా అందులో ఒకరు మాత్రమే విధులకు హాజరైయ్యారు . మిగతా ఇద్దరు హాజరు కాకపోవడంతో గ్రామ సెక్రెటరీ లింగయ్య, గ్రామస్థులు వారిపై ఆగ్రహం వ్యక్తంచేశారు.అనంతరం గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామంలోని విధుల్లో సందర్శించారు.విధులో సందర్శించగాఎక్కడి చెత్త అక్కడే పేరుకపోవడంతో నాగయ్య , పంచాయతీ సిబ్బంది అందరూ రేపు హాజరై చెత్త ఎత్తివేయాలని గ్రామ



పంచాయతీ తీర్మానం చేశారు.ఈ గ్రామ సభ కార్యక్రమంలో మోసాల శ్రీను,జేర్రిపోతుల దేవయ్య, గనిపెల్లి చిన్ని,ఇంద్రపెల్లి సీమోను,బొజ్జ ఆశీర్వాదం, ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి,తదితరులు, పాల్గొన్నారు.

# అమ్మవారి చల్లనిదీవెనలు అందరిపై ఉండాలి

దేవాలయ అభివృద్ధికోసం తన వంతు సాయంచేస్తా
మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య యాదవ్
మద్దెలమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీపీ సర్వయ్య యాదవ్

దేవరకొండ, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి :
దేవరకొండ పట్టణంలోని కుంకుడు చెట్టు దగ్గర ఉన్న



అత్యంత పవిత్రమైన మద్దెలమ్మ అమ్మవారి దేవాలయాన్ని బుధవారం రోజున మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని కోరుకున్నారు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న మద్దెలమ్మ అమ్మవారి దేవాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు.అమ్మవారి దీవెనతో దేవాలయం అభివృద్ధికి తన వంతు సాయం తప్పకుండా చేస్తానని కమిటీ సభ్యులకు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకోవాలని, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదములు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ పూజారి గంప శశి కుమార్, ఆలయ కమిటీ సభ్యులు నేతాల వెంకటేశ్ యాదవ్, నేతల వెంకట్ యాదవ్,జెట్టి శంకర్ యాదవ్, కన్నెబోయిన మల్లయ్య యాదవ్, ధనమ్మ వెంకటయ్య యాదవులు తదితరులు పాల్గొన్నారు..


# పులిచింతల డ్యాం పై భారీ మొసలి ప్రత్యక్షం

సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న మొసలి వీడియో

చింతలపాలెం అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :
పులిచింతల డ్యాం పై అర్ధరాత్రి భారీ మొసలి



ప్రత్యక్షమైంది. పులిచింతల డ్యాం పైకి వెళ్తున్న జెన్ కో అధికారులకు భారీ మొసలి కనిపించింది, దీంతో భయభ్రాంతులకు గురైన వారు దూరం నుంచి గమనిస్తుండగా అటువైపుగా కారులో వచ్చిన ప్రయాణికులు భారీ మొసలిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం భారీ మొసలి డ్యాం పైకి వచ్చిన వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు పులిచింతల డ్యాం కు వరద పోటెత్తడంతో పులిచింతల ప్రాజెక్టు పరిసరాల్లో భారీగా మొసళ్ళు దర్శనమిస్తున్నాయి. కృష్ణా నదికి దారి తీసే పలు వాగుల్లో మొసళ్ళు వాటి పిల్లలు ప్రత్యక్షమవుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భారీ మొసలి



వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుండడంతో ఎస్పై సైదిరెడ్డి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. కాగా అప్పటికే ఈ భారీ మకరం కృష్ణా నదిలోకి వెళ్లడంతో ఫారెస్ట్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం గుడ్లు పెట్టే సీజన్ కావడంతో భారీ మొసలి బయటకు వచ్చిందని, సాధారణ సమయంలో మొసళ్ళు ఎవరికి హాని చేయకపోయినా, గుడ్లు పెట్టే సమయంలో కోపంతో దాడికి యత్నిస్తాయని కాబట్టి ఎవరైనా మొసళ్లను గమనిస్తే దూరంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

# గిరిజన తండాలో మహాత్మ గాంధీ జయంతి

రాజాపేట అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):
రాజపేట మండలంలోని పుట్టగూడెం గిరిజన తండాలో



బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మలోతు విఠల్ నాయక్ మాట్లాడుతు అందరూ మహాత్మా గాంధీ బాట లో నడవాలని ఆయన ఆశయాలను సాధించాలని, గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. గ్రామ పెద్ద మనిషి లచ్చ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాములు నాయక్, రాంజీ నాయక్ ,మాన్య నాయక్ ,లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్ ,రవీందర్ చౌహాన్. మాజీ సర్పంచ్ దేవి . రాణీ ,వసంత హరి నాయక్, సూర్య నాయక్ ,కీర్యా నాయక్, ఆంజనేయులు, నాగరాజు ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మతో పండుగ ఆరంభం

పూలను పూజించే ప్రకృతిని ఆరాధించే పండుగ
సామాజిక ఐక్యతకు ప్రతీక ఆడపడుచుల పండుగ బతుకమ్మ
తెలంగాణ విశ్వజన పండుగలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

రాజాపేట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగ బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు తంగేడు, గునుగు, ముత్యాల పూలు, ఇతర అందుబాటులోని పూలను సేకరించి బతుకమ్మను అందంగా పేర్చి ప్రధాన కూడల్లలో, దేవాలయాల ముందు సామూహికంగా బతుకమ్మలను ఏర్పాటు చేసి మహిళలు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఎంగిలిపూల బతుకమ్మను జరుపు కున్నారు. కొత్త



బట్టలు ధరించిన మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ సంబరాల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామ సాహిత సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద ఎంగిలిపూల బతుకమ్మ పండుగ అనంతరం కొలనులో పాటలు పాడుతూ నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరికొకరు ప్రసాదం పంపిణీ చేసుకున్నారు.

# గాంధీ మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

తుంగతుర్తి అక్టోబరు 2(ప్రజా జ్యోతి)
మహాత్మాగాంధీ అడుగు జాడల్లో ప్రజలు నడవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోనీ ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వాతంత్ర్య



సాధనలో గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. దేశ ప్రజలకే కాక ప్రపంచ వ్యాప్తంగా ఆయన స్ఫూర్తి ప్రధాత అన్నారు. గాంధీ స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ దేశంగా భారతదేశం ఏర్ప డిందని, ప్రతీ ఒక్కరు ఆ మహనీయుడి ఆశయ సాధ నకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, కొండరాజు, శ్రీకాంత్ రెడ్డి, సుమన్, మాచర్ల అనిల్, పెద్ద బోయిన అజయ్, బొంకురి నాగయ్య, ముత్యాల వెంకన్న, జలంధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి మంత్రులకు ఆహ్వానం

ఈనెల 7న మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం

చింతపల్లి అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)
ఈ నెల 7న వ్యవసాయ(మాల్) గొడుకొండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా దొంతం అలివేలు సంజీవరెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా దేవరకొండ



ఎమ్మెల్యే బాలునాయక్ తో కలిసి బుధవారం మంత్రులను తుమ్మల నాగేశ్వర్రావు,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డినీ ఆహ్వానించినట్లు దొంతం సంజీవ రెడ్డి తెలిపారు. మంత్రులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు దొంతం అలివేలు సంజీవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమనీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సింహా రెడ్డి, దొంతం సంజీవ రెడ్డి, కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు

మునుగోడు అక్టోబర్02(ప్రజా జ్యోతి):
మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఆద్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యమేవ జయతే అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి బ్రిటిష్ వారిని తరిమికొట్టిన ఘనత



ఆయనదే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలగోని సత్యం,నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మాజీ కోఆప్షన్లు రఫీక్,ఎండి అన్వర్,మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్,కాంగ్రెస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మిర్యాల వెంకన్న,జాల వెంకన్న,జక్కల శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ల లింగస్వామి,పాలకూరి యాదయ్య,బండారు మల్లేష్,చెరుకు వెంకన్న,దండు యాదయ్య,ఏపూరి యాదయ్య,గుండు చిన్న కిష్టయ్య,జాల ప్రసాద్,జే వి గౌడ్,ఏర్పుల అంజయ్య,దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట రైతులకు పాల క్యాన్లు అందజేసిన మంత్రాల సుమన్

రాజాపేట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :
రాజపేట మండలం బేగంపేట గ్రామములో హెరిటేజ్ పాల కేంద్రం లో గ్రామ రైతులకు సహాయంగా బుధవారం మంత్రాల సుమన్ పాల క్యాన్లను అందజేసారు , బేగంపేట గ్రామం లో హెరిటేజ్ పాల కేంద్రం లో డబ్బులు తమకు సకాలంలో అందజేస్తున్నట్లు రైతులు చెప్పారు. ఈ కార్యక్రమం లో రైతులు బోడపట్ల బీరప్ప, చిగుర్ల లింగం,గౌర వినయ్ కుమార్, మూల నరేందర్, బీ అశోక్ చిగుర్ల ప్రదీప్ తదితరులు పాల్గొని సంతోషం వ్యక్తం చేసారు.

## కల్వపల్లి మాజీ సర్పంచి గుంటి కమలమ్మ మృతి

రాజపేట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)



రాజాపేట మండలంలోని కాల్వపల్లి గ్రామ మాజీ సర్పంచి గుంటి కమలమ్మ అనారోగ్యం బారిన పడి బుధవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేసి గ్రామానికి చేసిన సేవలను కొని ఆడారు.

## బాపు, శాస్త్రి లకు ఘనంగా నివాళులు

### అర్పించిన పి ఆర్ టి యు నిజామాబాద్ శాఖ

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహద్దూర్ శాస్త్రి జయంతి లను పురస్కరించుకొని పి ఆర్ టి యు తెలంగాణ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహద్దూర్ శాస్త్రి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లార్పించింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కృపాల్ సింగ్ మాట్లాడుతూ మహాత్ముడు తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి "శాంతి, అహింస, ఉప్పు సత్యాగ్రహంతో స్వాతంత్ర ఉద్యమాన్ని ముమ్మరం చేసి సాధించారాని, అలాగే స్వతంత్రానంతరం మన దేశ అభివృద్ధికి కావాల్సిన సంస్కరణలు తెచ్చి "జై జవాన్ జై కిసాన్ నినాదంతో స్వాతంత్ర్య కాంక్షను నెరవేర్చారని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనకపురం రవీందర్ నాయకులు వాసుదేవ రావు, నాగేశ్వరావు, గంగాధర్, నరసింహ స్వామి, జావీద్, భూషణ్, సందీప్, దేవానంద్, సత్యనారాయణ, బాబు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం

### జయంతి వేడుకల్లో కలెక్టర్, మేయర్

**ప్రజా జ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. జాతిపిత చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వరద బాధితుల సహాయార్థం విద్యార్థుల విరాళం**

కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం జానకంపేట్ లోని ఇమేజ్ స్కూల్ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. మహాత్ముని జయంతి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి, వరద బాధితుల సహాయార్థం రూ. 16,116 విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పాఠశాల నిర్వాకులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## జిజిహెచ్ లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతిపిత మహాత్మాగాంధీ జి 155 వ జయంతి సందర్భంగాసూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని, ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలకు తమను తాము పునఃసమీక్షించుకోవడానికి మహాత్ముడి జయంతి ఓ సందర్భంగా ఆమె అభివర్ణించారు. మహాత్ముడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు ఆస్పత్రి ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి...



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక గంజ్ రోడ్ లోని గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,, శాసన సభ్యులు వెంకటరమణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులకు నివాళులు...

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజి లో ఉన్న గాంధీజి విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే అరుణా తార, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నాయకులు తదితరులు.

## అహింసతో అఖండ భారత్‌కు స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ



### - ఎస్పీ సింధు శర్మ

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** అహింసతో అఖండ భారతావానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ అని ఎస్పీ సింధు శర్మ అన్నారు.మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సింధు శర్మ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పి మదన్లాల్, ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, ఏఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎస్సైలుడిపిఓ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం ఎమ్మెల్యే మదన్ మోహన్

**రాజంపేట అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండల పరిధిలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కప్పల రమేష్, అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, 2,00,000 రూపాయల ఎల్ ఓసి ని మండల నాయకుల ద్వారా బాధితుని ఇంటికి స్వయంగా పంపించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి, గొప్ప మనసు చాటుకున్నాడని బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, శ్రీధర్, బన్సీలాల్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మదనలాల్, బిసి సెల్ అధ్యక్షులు స్వామి, సదశివ నగర్ ఏయంసి డైరెక్టర్ సాయ గౌడ్, మండల యూత్ ఉపాధ్యక్షులు బాలరాజ్, గ్రామ అధ్యక్షులు నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు బలెందర్, కప్పల రాజు, పోచయ్య, యూత్ అధ్యక్షులు, డాకా గౌడ్, విజయ్, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 02(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ మాట్లాడుతూ చెడు వినకూడదు, చెడు మాట్లాడకూడదు, చెడు చూడకూడదు అని అలాగే ప్రతీ ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేష్ జాదవ్, ఏపిఓ రమణ, మాజీ సర్పంచ్ జావేద్, నితిన్, నందకుమార్, గంగారాం సాయిలు, సంతోష్, ప్రేమ్ కుమార్ శంకర్ ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 02(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే సంవత్సరానికి ఎలాంటి పనులు చెయ్యాలి అనే అంశంపై చర్చించారు. మరియు గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేష్ జాదవ్,మాజీ ఎంపిపి మోబిన్ ఖాన్, మాజీ సర్పంచ్ జావేద్, నితిన్, కుర్మా సాయిలు, నందకుమార్ గంగారాం, ప్రేమ్ కుమార్, నగేష్, మధు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 02(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కి మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతి రెడ్డి రాజా రెడ్డికి పూల మాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదిన మన రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిసిసి పదవి చేపట్టిన తరువాత తొలిసారిగా నిజామాబాద్ జిల్లా కు వస్తున్న తరుణంలో మన మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెల్లి మన నాయకుడికి ఘనా స్వాగతం పలకాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మాజీ సర్పంచ్ జావేద్, రాజు, ఊబేద్ , ధనుంజయ్, శంశోద్దీన్, కార్తీక్, క్రిష్ణ, కిరణ్, సాయి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన అధికారులు



**బిక్కనూర్ అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్లేట్లు, గ్లాసులుగ్రామ పంచాయతీ సిబ్బందికి అందజేశారు.కార్యదర్శి మహేష్ గౌడ్, మండలంలోని ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వివిధ శాఖ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని రోడ్డుపై ధర్నా చేసిన గ్రామస్థులు



**నాగిరెడ్డిపేట్ అక్టోబర్ 02(ప్రజాజ్యోతి):** నూతనంగా నిర్మిస్తున్న మెదక్ రుద్రూర్ జాతీయ రహదారి పనులల్లో భాగంగా మండల కేంద్రంలో గల విద్యుత్ స్తంభాలను ఒక క్రమ పద్ధతిలో పాతాలని స్థానిక ప్రజలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డు నిర్మిస్తున్న విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ పాత స్తంభాలకు తొలగించి నూతన స్తంభాలను తమ ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్నారని వారు ఆరోపించారు. రోడ్డు నుంచి 14-15 మీటర్ల పాతే స్థంబాలు పలుకుబడి కలిగిన నాయకుల ఇండ్ల వద్ద 13 నుంచి 14 మీటర్ల మధ్యలో పాతుతున్నారని సామాన్య ప్రజలకు 15 మీటర్లు పాతుతుండడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందరికీ ఒకే విధమైన న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని లేకుంటే నిరసన ఉధృతం చేస్తామని వారు అధికారులను హెచ్చరించారు.

## మహాత్ముని బాటను అనుసరించాలి

### ∗ ఎంపిడివో ప్రవీణ్ కుమార్



**కామారెడ్డి బ్యూరో/ దోమకొండ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** మహాత్ముడు గాంధీ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మహాత్ముని జయంతి సంధర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యలయం దోమకొండ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ స్వతంత్ర పోరాటాన్ని శాంతి యుతంగా అహింసా మార్గంలో నడిపి ప్రపంచ దేశాలకే మార్గదర్శకుడిగా మహాత్ముడు నిలిచాడు అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ సంజయ్ రావు, ఏ పి వో రజని, పర్యవేక్షకులు మనోహర్, ప్రజా ప్రతినిధులు అనంత్ రెడ్డి, నల్లపు అంజలి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**నాగిరెడ్డిపేట్, అక్టోబర్02(ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీడీవో మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కంచర్ల గ్రామంలో విక్టరీ యూత్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**బిక్కనూర్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండలం కంచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో విక్టరీ యూత్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విక్టరీ యూత్ అధ్యక్షులు పోలు నరేందర్, యూత్ క్యాషియర్ కుడుదల శ్రీనివాస్, మాజీ సర్పంచులు కుమ్మరి చంద్రం, మట్టె మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి సాయ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు పెంజర్ల శేఖర్ రెడ్డి, పోలు నరేందర్, జనార్దన్ రెడ్డి, బాపురెడ్డి, పోలు మహేందర్, కైరన్ కొండ సత్యనారాయణ, పోలి శ్రీనివాస్, గొల్ల పరుశురాములు, సూరం శ్రీనివాస్, రజనీ కాంత్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, ఎం,శ్యామ్ రెడ్డి, గొల్ల మాల మల్లయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన అధికారులు



**బిక్కనూర్ అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, మండలంలోని ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వివిధ శాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )** జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని తెలిపారు.విద్య, ఆర్థిక, కుల సమానత్వంతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని అన్నారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావ్యక్తి అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న నవసమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు. హింసావాధాన్ని విడనాడి అహింసావాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు లింగారెడ్డి, శంకర్, మోహన్ రాథోడ్, ఇస్మాయిల్,కిరణ్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి



**జగదేవపూర్, అక్టోబర్02(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం అన్ని గ్రామాల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సుమరుగా 80 మందితో స్వచ్ఛతా హీ సేవ



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల మున్సిపాలిటీ సిబ్బంది తో మరియు ఛైర్ పర్సన్,కౌన్సిలర్లతో అంగడి బజార్ లోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సుమారుగా 80 మంది తో కలిసి బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా దీనిపై మున్సిపాలిటీలోని పలువురు ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. పలు వార్డులలో పెద్ద ఎత్తున సమస్యలు ఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేస్తున్నారు. కాగా తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సుమరుగా 80 మందితో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం చేపట్టేందుకు అక్కడ సమస్యలు ఎంత పెద్ద ఎత్తున కనబడ్డాయో, ఎంత చెత్తను చేరవేశారో అంటూ ఈ కార్యక్రమం ఫోటో షూట్ కోసమా లేక అభివృద్ధి కోసమా అంటూ పలువురు షేట్టర్లు వేస్తున్నారు. దీనిపై కమీషనర్ మున్సిపాలిటీ ప్రజలకు సమాధానం చెప్పాలని పలువురు ప్రజలు కోరుతున్నారు..

## గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలతో ఘన నివాళి

**మహాత్ముల సేవలు మరవద్దు: సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**



**రాయపోల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రాలను అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యక్రమంలో బుధవారం నాడు ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెం దిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవార త్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆ మహనీయులు మన దేశానికి ఎంతో సేవ చేశారని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. మాజీ ప్రధాని నేటి నా యకులకు ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు, నిష్కలంక దేశభక్తు డు, నిజాయితీకి నిలువుటద్దం, దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.

## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత

**రామకోటి రామరాజు**



**రాయపోల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** తెలంగాణ సంస్కృతి సంప్రదా యాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. తెలుగు వారందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతి అందించే పండుగ, మన సాంస్కృతి సాంప్రదాయాలు తెలిపే పండుగ, మన బతుకమ్మ పండుగ అన్నారు. 9రోజుల పాటు ఆటపా టలతో మహిళందరు ఊరు వాడ అనే తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొనే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.

## ఏంగాలి భూదయ్య మరణం చాలా బాధాకరం

***కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది రాజు**

**తొగుట అక్టోబర్02 (ప్రజా జ్యోతి ):** మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎంగాలి భూదయ్య చిన్న తనంలో అనారోగ్యంతో అకస్మాత్తుగా మరించడం చాలా బాధాకరం అని వాళ్ళ కుటుంబ సభ్యులను ఓదార్చి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబొయిన అనిల్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశం సీనియర్ నాయకులు ఒలపు నారాయణ,రాములు షఫీ మండల అధ్యక్షులు బెజ్జనబోయిన ప్రవీణ్ గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్ ,మరియు స్వామి, ప్రశాంత్,సాజిద్,పిట్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# మైనంపల్లి నోరు జాగ్రత్త

- మైనంపల్లి పై చర్యలు తీసుకోవాలని తొగుట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు
- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి):** మైనంపల్లి గుండాగిరి దాదాగిరి కి భయపడేది లేదని, హరీష్ రావు, కె టి ఆర్ లను విమర్శిస్తే సహించేది లేదని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హెచ్చరించారు.. మంగళవారం మల్లన్న సాగర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు చేసిన వ్యాఖ్యలను ఈసందర్భంగా తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ విషయమై రైతుల పక్షాన మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గారు మాట్లాడగానే సిద్దిపేట లో గుండాగిరి లెక్క వొచ్చి రుణమాఫీ అయిందని మైనంపల్లి హంగామా చేశారని, నేడు మూసీ బాధితుల పక్షాన హరీష్ రావు మాట్లాడుతుంటే మల్లన్న సాగర్ గ్రామాల్లో పర్యటిస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నరన్నారు. హరీష్ రావు బాధితుల పక్షాన పోరాటం చేస్తుంటే, మైనంపల్లి రేవంత్ రెడ్డి మెహర్బాని కోసం ఏజెంట్ గా పనిచేస్తున్నాడని విమర్శించారు. మల్లన్న సాగర్ బాధితుల గురుంచి మైనంపల్లి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు.. ప్రతిపక్షల లో ఉన్నపుడు మల్లన్న సాగర్ కు ప్రాజెక్టు లకు వ్యతిరేకంగా మాట్లాడారు, ఇదేనా పరిహారం అన్నారు కదా, నేడు అధికారంలోకి వొచ్చి 9 నెలలు గడిచినా పైసా సహాయం చేసారా అని ప్రశ్నించారు..మీ హాయంలో ప్రాజెక్టుల బాధితులు ఎన్ని కష్టాలు పడ్డారో ప్రజలకు తెలుసన్నారు.. సాధ్యమైనంత వరకు సహాయం చేసే ప్రయత్నం చేశామని, మీరు అధికారం లో ఉన్నారు కదా.. మాటల్లో కాకుండా చేతల్లో తుక్కాపూర్, తొగుట తదితర గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్, పరిహారం ఇవ్వాలన్నారు.. హైడ్రా గురుంచి గొప్పలు చెబుతున్న మైనంపల్లి ముందు హైడ్రా ను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు మధుయాష్కి, కాంగ్రెస్ మిత్ర పక్షం ఎం ఐ ఎం పార్టీ కి సమాధానం చెప్పాలన్నారు.. బి ఆర్ ఏస్ ప్రభుత్వం లో పదవులు అనుభవించి, నాడు కె టి ఆర్ కళ్ళు మొక్కిన మైనంపల్లి నేడు నోటికి వొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటన్నారు.. కెసిఆర్ హయాంలో మీ ఇంట్ల నుండి ఇచ్చారా అని మాట్లాడిన మైనంపల్లి మీ హయాంలో రుణ మాఫీ మీ ఇంట్లనుండి ఇస్తున్నారా సమాధానం చెప్పాలన్నారు..మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ సుతారి రమేష్ లు మాట్లాడుతూ మైనంపల్లి ఏ అర్హత తో ఇక్కడికి వొచ్చి మాట్లాడుతున్నారని వారు ప్రశ్నించారు.. గతంలో నగర భహిష్కరణకు గురైన మైనంపల్లి గుండాగిరి సిద్దిపేట జిల్లాలో సాగదన్నారు.. హైడ్రా గురుంచి హైదరాబాద్లో కూల్చివేతల వద్దకు వెళ్లి మాట్లాడాలని వారు డిమాండ్ చేశారు..ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలన్నారు.ఈసందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, కె టి ఆర్ లపై అనుచితంగా, రెచ్చగొట్టే విధంగా మాట్లాడటంతో పాటు హత్య చేస్తామని మాట్లాడిన మైనంపల్లి పై చర్యలు తీసుకోవాలని తొగుట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు.. కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ లు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సుభాష్ గౌడ్, భైరగౌడ్, ఎల్లం, అనిల్, మహేష్, భాస్కర్ గౌడ్, బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటేష్, కనకరాజు, గణేష్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదాసు స్థాయి మరిచి మాట్లాడొద్దు



**జగదేవపూర్, అక్టోబర్02(ప్రజాజ్యోతి)** గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ స్థాయి మరిచి మాట్లాడడం సరైంది కాదని, మైనంపల్లి హన్మంతరావును విమర్శించే స్థాయి కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు బంగారు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసుకురావడానికి మైనంపల్లి నిరంతరం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు మాదాసు శ్రీనివాస్ లేనిపోని ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక మతిలేకుండా మాట్లాడడం జరుగుతుందన్నారు. హరీష్ రావు బినామీగా ఎన్నో ఆస్తులను కూడ పెట్టుకున్నారని ఆరోపించారు. తన హయాంలో గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో జరిగిన అవినీతిని త్వరలోనే బయటపెడతామని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ఇలాంటి లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్వాసితులకు బిఆర్ఎస్ చేసింది ఏమిలేదని నిర్వాసితులను నిండా ముంచింది బిఆర్ఎస్ అని వివరించారు. నిర్వహిస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**జగదేవపూర్, అక్టోబర్02(ప్రజాజ్యోతి)** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్ బిజీ గ్రామంలో విద్యార్థులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా ఆటపాటలతో బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఎంతో సంబరంగా ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పి ఆర్ టి యు జగదేవపూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి రాత్లావత్ బొద్దు నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో ఇటువంటి పండుగలను జరుపుకోవడం ద్వారా పిల్లలకు పండుగలు యొక్క ప్రాముఖ్యత దాని యొక్క గొప్పతనంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా ఎంతో అనుభూతి పొందడం జరుగుతుంది.

అలాగే వివిధ రకాల పూలతో బతుక మ్మను పేర్చి ఇంత గొప్పగా జరుపుకునే పండుగ తెలంగా ణలో మాత్రమే కలదు. ఇది మన పూర్వీకులు అందించిన ఒక గొప్ప పండుగ . వివిధ రకాల పూలను సేకరించడం ద్వారా వాటిలో దాగి ఉన్న సహజ గుణాలను వాటి విశిష్ట తను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరుగుతుం ది అని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరిగే స్వప్న విద్యా వాలంటరీ స్వరూప విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదిత రులు పాల్గొనడం జరిగింది.

# యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవనం ప్రారంభం

**వర్చువల్ గా ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈఓ ఎ. మణిమేకలై**




**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవనాన్ని బుధవారం వర్చువల్ గా ముంబై కార్యాలయం నుండి ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి, సీఈవో ఎ. మణిమేకలై. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు, సిద్దిపే ట రీజనల్ మేనేజర్ వికాస్, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ డైరెక్టర్ రాజలింగం మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సమస్త అద్దె భవనంలో కొనసాగిందన్నారు. నేడు ఎకరం స్థలంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన సొంత భవనంలోకి మారడం జరిగిందన్నారు. 8 సంవత్సరాలుగా సిద్దిపేట నియోజకవర్గంలోని 5000 మంది గ్రామీణ ప్రాంత నిరుపేద యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జ్యూటు బ్యాగుల తయారీ, మగ్గం వర్క్స్, టైలరింగ్, బ్యూటీపార్లర్, సెల్ ఫోన్ సర్వీసింగ్, కంప్యూటర్ ట్యాలీ, , సీసీ టీవీ రిపేర్, కంప్యూటర్ హార్డ్ వేర్ వంటి కోర్సుల్లోఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు . శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు చూపించడం జరుగుతుంది అన్నారు. అర్హులైన వారికి బ్యాంకు రుణ సదుపాయాలు కల్పిస్తామన్నారు. శిక్షణ సమయంలో ఉచితభోజనంతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో నజీమ్, నాగరాజు, స్వప్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

*** పాల్గొన్న మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి**



**జహీరాబాద్, అక్టోబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ న్యాల్కల్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మల్గి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ మాట్లాడుతూ గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపిటిసి శివానంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి వార్డు సభ్యులు విట్టల్ సీఏ నర్సారెడ్డి ఆశ వర్కర్లు జగదేవి శివ లీల ఫీల్డ్ అసిస్టెంట్ అంబిక రేషన్ డీలర్ బీమ్ రావు గ్రామ పెద్దలు మారుతి విట్టల్ రమేష్ గౌడ్ యువజన నాయకులు పండరి మల్లప్ప శంకర్ దత్తు మారుతీ సునీల్ నగేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**జహీరాబాద్, అక్టోబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం మండల ఈదులపల్లి గ్రామంలో 9:00 గంటలకు గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో మహాత్మా గాంధీ చిత్రపటాన్ని పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2024-25 కు సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేయాల్సిన పనులను గుర్తించుటకు గ్రామ సభ నిర్వహించ బడును కావున ఇట్టి గ్రామ సభకు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళా సంఘాలు యువకులు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు అందరూ హాజరు అయి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సుల్తాన్ సలావుద్దీన్ మల్కాపురం పండరీ పటేల్ మొహమ్మద్ ఇస్మాయిల్ మొహమ్మద్ షకీల్ మేతరి రమేష్ ఎర్రోళ్ల ప్రేమ్ కుమార్ శ్రీనివాస్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## హనుమంతరావు తన తీరును మార్చుకోవాలి



**సిద్దిపేట(చిన్నకోడూరు) ప్రజాజ్యోతి:** చిన్నకోడూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేత మైనపల్లి హనుమంతరావు లేదన్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం అతి తక్కువ కాలంలో పూర్తి చేస్తే బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు దక్కుతుందన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై హనుమంతరావు ఆరోపణలు చేయడం మానుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, పానుగంటి రమేష్ ,పంపరు కనకయ్య ,గొల్లపల్లి, రాజశేఖర్ రెడ్డి ఘోరమైన శరత్ బాబు, గోస్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

## బూదయ్య మరణించడం చాలా బాధాకరం

*** మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు**



**తొగుట, అక్టోబర్2(ప్రజాజ్యోతి):** ఎంగలి బూదయ్య మరణించడం చాలా బాధాకరమని తాజా మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తుల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన ఎంగలి భూదయ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున RVM ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎంగలి బూదయ్య మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ, 2500 ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో నాయకులు కత్తుల రమేష్, పెజ్జనమైన శ్రీను, ఇప్ప శ్రీను, సందీప్, ప్రశాంత్, భాస్కర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి దార్శానికుడు మహాత్ముడు

*** టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**



**మెదక్ (ప్రజాజ్యోతి )** ఆహింస మార్గంలో ఉద్యమం చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహాత్ముడు భారతదేశానికి దార్శానికుడు అయ్యాడని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఉద్ఘాటించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో బాపూజీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం మహాత్ముడు చేసిన ఆమరణ దీక్ష, ఉప్పు సత్యాగ్రహము, క్విట్ ఇండియా లాంటి అనేక ఉద్యమాలు అహింసా మార్గంలో చేపట్టి చిరస్మరణీయుడయ్యాడని పేర్కొన్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు,. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా ఉపాధ్యక్షులు ఎండి పజులుద్దీన్, కోటి రఘునాథరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, విశ్రాంత టీఎన్జీవో నాయకులు మంగ మనోహర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జప్తిలింగారెడ్డిలో విధి దీపాలు అందజేసిన

*** మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి**

**తోగుట అక్టోబర్02 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలమేరకు 80 విధి దీపాలు అందజేశారు.ఈ సందర్భాగా వారు మాట్లాడుతు బతుకమ్మ. దసరా పండగను పురస్కరించుకొని విధి దీపాలు అందించడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేలాద్రి.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి. మాజీ సర్పంచ్ సిలువెరీ రాంరెడ్డి.యెన్నం భూపాల్ రెడ్డి.లక్ష్మిరెడ్డి. యేన్నం కొండల్ రెడ్డి. బట్టు తిరుమల్. ఎన్నం మహిపాల్ రెడ్డి. యెన్నం రవీందర్ రెడ్డి. కోదండ ఎల్లం. బట్టికాడి స్వామి కోదండ కర్ణాకర్ తోపాటు పాటు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్లు తో జాగ్రత్త..

## దేశవ్యాప్తంగా నేటి నుంచి సైబర్ జాగరుక్త దివస్: పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్

పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా నేటి నుంచి సైబర్ జాగరుక్త దివస్ అమలుచేయడం జరుగుతుందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీస్ స్టేషన్ల పరిదిలో సైబర్ నేరాలపై, ముఖ్యంగా ఈ దిగువ పేర్కొన్న అంశాలపై విస్తృతంగా ప్రతీ మనిషికీ ఆడ మగ తేడా లేకుండా ప్రచారం చెయ్యాలని కోరారు
వికారాబాద్ జిల్లాలో సైబర్ నేరగాళ్లు ఏమూలకు ప్రయత్నించినా వారికి ఫలితం శూన్యమే కానీ లాభం లేదనే స్థాయికి ప్రచారం అద్భుత ఫలితాలిచ్చేలా ఈ నెలంతా ప్రయత్నిద్దాం అని సూచించారు.

1) అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ విషయంలో కానీ, మీ పిల్లల విషయమని గానీ మిమ్మల్ని ఏరకంగా భయపెట్టినా, బెదిరించినా బెదరాల్సిన అవసరం లేదు.అవన్నీ కట్టుకథలే. చివరికి మీ దగ్గర డబ్బులు లాగే ప్రయత్నం చెయ్యడమే.

2) మీకు ఎవరైనా ఫోన్ చేసి, "వారిదగ్గర పురాతనకాలంనాటి బంగారు నాణాలున్నాయ్, వజ్రాలున్నాయ్", అని చెప్తూ మీకొక వీడియో పంపి, మిమ్మల్ని నమ్మించడానికి ఒక రెండు నిజమైన బంగారు నాణాలు పంపి, మిమ్మల్ని నమ్మించి, మీకు కిలోల చొప్పున అతితక్కువ ధరలకే నాణాలిస్తామనే ఒక కొత్త ముఠా ప్రయత్నాలు చేస్తుంది.అదంతా పక్కా మోసమే.

3) మీకు ఫెడెక్స్, డిహెచ్ఎల్ ఇండియా పోస్ట్, డిటిడిసి కొరియర్ సర్వీస్ అని గానీ, బ్యాంక్ అధికారులమని, నార్కోటిక్, పోలీస్, క్రైమ్ బ్రాంచ్ అధికారులమని ఫోన్ చేసి, మీ పేరిట నిషేధిత పదార్థాలు రవాణా అయ్యి పట్టుబడ్డాయని చెప్పి, బెదిరించే ప్రతీ ఫోన్ సైబర్ నేరగాళ్ల కథలే, నమ్మకండి.

4) ఇంట్లోనే ఉండి డబ్బులు సులువుగా డబ్బులు సంపాదించొచ్చు అని చెప్పి, మీదగ్గర రకరకాల ఫీజులని చెప్పే ప్రతీ ఫోన్ సైబర్ నేరగాడు చేస్తున్నదే.

5) బ్యాంక్ వాళ్లమని చెప్పి, మీకు క్రెడిట్ కార్డు ఉందా అని అడిగి, మీకు క్రెడిట్ లిమిట్ పెంచుతామని చెప్పి, మీ కార్డు వివరాలు అడిగి మీదగ్గరనుండి వివరాలాడిగేది సైబర్ నేరగాళ్లేననే విషయం గుర్తుంచుకోండి.

6) మీకు లాభం చేస్తామని చెప్పే ప్రతీ కాల్ పక్కాగా అనుమానించదగ్గదేననే విషయం తప్పకుండా గుర్తుంచుకోండి.

7) ఒక వ్యక్తి ఫోన్ చేసి, మీ వివరాలు, మీ కొడుకు/బిడ్డల వివరాలు చెప్తూ, వాళ్లేదో పెద్ద కేస్ లో, తప్పుడు పనుల్లో ఇరికారని చెప్పే ప్రతీ కాల్ మిమ్మల్ని బెదిరించి డబ్బులు గుంజే ప్రయత్నం చెయ్యడమే.

8) మీ ఇంటిపైన, మీ భూమిలో టవర్ వేస్తామని, మీకు నెల నెలకూ డబ్బులిస్తామని మీకు ఫోన్లో మాట్లాలాడితే, అది మరెవరో కాదు, సైబర్ నేరగాడే.

9) మీకు ఆడవాళ్లతో ఫోన్ చేసి మిమ్మల్ని నమ్మించే ప్రయత్నం ఈ మధ్యన సైబర్ నేరగాళ్లు ఎక్కువగా చేస్తున్నారు, వారి ఏ మాటలూ నమ్మి మోసపోకండి.

10) కేవైసి అప్డేట్, క్రెడిట్ కార్డ్ అప్డేట్, జి హెచ్ యంసి/రెవెన్యు ఆఫీస్/ ఆరోగ్యశాఖ అని చెప్పి మీరు రహస్యంగా ఎవరికీ చెప్పకూడని వివరాలు అడిగారంటే, అదంతా సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తుంచుకోండి.

11) షేర్ మార్కెట్ లల్లో పెట్టుబడి పెడుదామని ఏదిపడితే ఆ వెబ్సైట్ని మీ ఫోన్లల్లో వెతికి, తొందరపడి డబ్బులను సైబర్ నేరగాళ్ల పాలు చేసుకోకండి.

12) మీకు చాలా సులువుగా లోన్లు ఇస్తామని గానీ, మీకొక కొత్త బిజినెస్ ఐడియా ఇస్తామని గానీ, మీకు పేరుమోసిన వ్యాపార సంస్థల ఫ్రాంచైజ్ ఇప్పిస్తామని, ఎలాంటి సూరిటీలు అవసరంలేదని చెప్పి, మిమ్మల్ని మెల్లగా ఉచ్చులోకి దించి, మిమ్మల్ని సర్వనాశనం చెయ్యాలని సైబర్ నేరగాళ్లు మీ చుట్టూ చేరుతున్నారు, వారి ఎలాంటి కథలకు నమ్మి మోసపోకండి.

13) టెలిఫోన్ డిపార్ట్మెంట్(ట్రాయ్) అని గానీ, ఆర్బీఐ అని గానీ, మీపేరిట మీ ఆధార్ కార్డ్ తో మూడు నాలుగు సిమ్ కార్డు లు ఎవరెవరో తీసుకున్నారు, వారు చాలా పెద్ద తప్పు చేశారు, వారి ఫోన్ నంబర్ మీ




పేరిట ఉంది, వాళ్లు చేసిన తప్పుకు మీ పేరిట కేస్ అయింది, అవ్వబోతుంది, మీ ఫోన్ కూడా శాశ్వతంగా బ్లాక్ అవుతుంది, మీ పైన కేసు కూడా అవుతుందని చెప్పే ప్రతీ ఫోన్ కాల్ సైబర్ మోసగాళ్ల నుండి వచ్చిందే, అది చేస్తుంది, సైబర్ నేరస్థుల పనేనని గుర్తించండి.

14) మీకు ఆన్లైన్లో అప్పులిప్పించి, ఆ తర్వాత అధికమొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ కట్టకపోతే మీ ఫోటోలు, మీ కుటుంబసభ్యుల ఫోటోలను అర్ధనగ్నంగా, నగ్నంగా తయారు చేసి, వాటిని సోషల్ మీడియాలల్లో, మీ దోస్తులకు, బంధువులకు పంపిస్తాము అనే వారిపట్ల ఎట్టిపరిస్థితుల్లో భయపడకండి, ధైర్యంగా ఉండండి, అసలు అలాంటి ఆన్లైన్ లోన్ల గురించి వెతికి ఆగంకాకండి, అనవసర భయాలకు పోకండి. 15) మీకు ఎవరన్నా ఫోన్ చేసి, మేము ఆర్బీఐ నుండి, సిబిఐ నుండి, కస్టమ్స్ డిపార్ట్మెంట్ నుండి, ఐటి డిపార్ట్మెంట్ నుండి, ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ నుండి, ఏసిబి నుండి ఫోన్ చేస్తున్నామని ఫోన్ చేసి వారు చెప్పే ప్రతీ ముచ్చట మిమ్మల్ని బెదిరించి, భయపెట్టి ఏదోలా మిమ్మల్ని వశపర్చుకొని మీనుండి డబ్బులు లాగే ప్రయత్నమేనని ముఖ్యంగా గుర్తుంచుకోవాలని, అపరిచితుల మాటలు, ఫోన్లో చెప్పే మాటలు, ఆన్లైన్ బిజినెస్ లు, మీ బ్యాంకు ఖాతాల గురించి అడిగే ఫోన్ కాల్ లు, మిమ్మల్ని ఆశల్లో పెట్టి, మీకు ఎదో లాభం చేస్తామనే వారిపట్ల, మిమ్మల్ని బెదిరించే భయపెట్టే ఫోన్ కాల్స్ పట్ల/ గుర్తు తెలియని వ్యక్తులు మాయమాటలకు బెదరకండి, నమ్మకండి, సాయం చేద్దామనుకునే సందర్భంలోనూ ఒకటికి రెండు సార్లు ఆలోచించి, వీలైతే స్థానిక పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేసినా గానీ, నేరుగా సంప్రదించైనా మీ అనుమానాలను నివృత్తి చేసుకోండి, అంతేగాని తొందరపడి మోసపోరాదని ఎస్ఐ సంతోష్ కుమార్ సూచించారు.

## ఘనంగా జాతి పితా మహాత్మా గాంధీ 155 వ జయంతి

### - పాల్గోన్న మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి): పరిగి పురపాలక సంఘం పరిధిలో బుధవారం గాంధీ జయంతి ని ఘనంగా



జరుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ లో జాతి పితా మహుడు మహాత్మా గాంధీ విగ్రహానికి అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ వారి సేవలను కొనియాడారు. జయంతి వేడుకల్లో పుర ప్రముఖులు మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్స్ ఎదిరే కృష్ణ, బొంబాయి నాగేశ్వర్, తంగడపల్లి వెంకటేష్, వేముల కిరణ్ కుమార్, రవికుమార్, కో ఆప్షన్ సభ్యులు అన్వర్ సేట్, యువ నాయకులు శ్రీనివాస్, అసిఫ్, సమద్, ఆకారపు రాజు, హరి నారాయణ, సేవ్య నాయక్, రాము, ప్రవీణ్,నరేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

### - పరిగి పోలీస్ శాఖ చే నోటీసులు జారి

పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలో కొనసాగుతున్న వ్యాపార వాణిజ్య సంస్థలు హోటల్స్ , కిరాణా దుకాణలు, మొబైల్, స్వీట్ షాపులు, పెట్రోల్ బంకులు, ఆసుపత్రులు ఇతర వాణిజ్య సముదాయాల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలను సంబంధిత నిర్వాహకులు స్వచ్ఛందంగా అమర్చాలని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధిగా ప్రతి వాణిజ్య వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు



చేసుకోవాలని ఆయా యజమానులకు పోలీసుల ద్వారా నోటీసులు జారీచేశామన్నారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో కొనసాగుతున్న వివిధ వ్యాపార సంస్థలు వాణిజ్య సముదాయాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. వ్యాపార సంస్థల వద్దకు వచ్చే ప్రజల భద్రతారీత్య కూడ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. సీసీ కెమెరాలు అమర్చడంతో నేరాల నియంత్రణ తోపాటు దొంగతనాలు అరికట్టడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు ఇతర నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

## మారం అభిజ్ఞ బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ మెయిన్స్ వన్ శ్రీ అధ్యా కాలేజ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో మాతృశ్రీ నగర్ లోని శ్రీ ఆద్య కళాశాల 5 వార్షికోత్సవం కళాశాల డైరెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో




ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జరిగిన వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు కబడ్డీ కొక్కో వాలీబాల్ అన్ని క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా మెయిన్స్ వన్ అబ్బాయిలకు అన్నిట్లో బహుమతి రాగా మెయిన్స్ వన్ బెస్ట్ స్టూడెంట్ గా మారం అభిజ్ఞకి స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ మెయిన్స్ రావడం చాలా సంతోషంగా ఉందని వారి తండ్రి మారం వెంకట్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ సేవలు మరువలేనివి

### - ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి

చేవెళ్ల అక్టోబర్ 02(ప్రజా జ్యోతి): మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ముడిమ్యాల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర సాధనలో గాంధీ పాత్ర మరువలేనిదని అన్నారు. దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రాన్ని తెచ్చిన మహనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం కార్యాలయంలో ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు పడాల రాములు, ఉపేందర్ సింగ్, రాఘవరెడ్డి, నరేందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, లక్ష్మయ్య, మాధవరెడ్డి, బాలమ్మ, సునీల్, శివ శంకర్ రెడ్డి, సీఈఓ భరత్, రైతు సోదరులు సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలోఘనంగా జాతిపిత 155 వ జయంతి వేడుకలు

### ఉత్తమంగా నిర్వర్తించిన శానిటేషన్ సిబ్బందిని సత్కరించిన మున్సిపల్ చైర్మన్

కొడంగల్ అక్టోబర్02 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్



ఆర్ జగదీశ్వర్ రెడ్డి వైస్ చైర్ పర్సన్ ఉషారాణి , కమిషనర్ బలరాం నాయక్ , మరియు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు కార్యాలయ సిబ్బందితో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాలవేసి జాతిపితను స్మరించుకొని జయంతి వేడుకలు జరుపుకొన్నారు అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హీ సేవ 2024 లో భాగంగా ఉత్తమంగా నిర్వర్తించిన శానిటేషన్ సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారందరికీ స్వీట్లు పంచారు . మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరూ అహింస , శాంతి సామరస్యాలతో మెలగాలని ఆకాంక్షించారని, స్వచ్ఛతకు



పెద్దపీట వేశారని, గ్రామాలే దేశానికి పట్టుబొమ్మలని గ్రామాలు గ్రామాలలోని ప్రజలందరూ అభివృద్ధి కోసం తోడ్పడితేనే రాష్ట్రాలు దేశాలు బాగుపడతాయని, తెలియజేశారు కార్యక్రమంలో, కౌన్సిలర్లు ఆర్ మధుసూదన్ రావు, శంకర్ నాయక్ , రమేష్ తదితర కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యుడు మునీర్ అహ్మద్ , మున్సిపల్ కార్యాల అధికారులు , రాజేష్ రెడ్డి, ఆంజనేయులు, భరత్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా 155వ గాంధీ జయంతి వేడుకలు

### జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి

బషీరాబాద్ అక్టోబర్ 02 ప్రజా జ్యోతి జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు బుధవారం రోజు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల తండాలలో మండల కేంద్రంలో బషీరాబాద్ గ్రామపంచాయతీలో, కుపన్ కోట్ గ్రామమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్ గాంధీ ఫోటోకు పూలమాలవేసి



నివాళులర్పించారు , జీవన్గిలో గాంధీ విగ్రహంకు, గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ ఫోటోకు మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, విలేజ్ సెక్రెటరీ ప్రకాష్ స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు పూలమాలవేసి ఘన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో విలేజ్ సెక్రెటరీ ప్రకాష్, మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉపాధి హామీ పనులు గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి విషయంపై మాట్లాడడం జరిగింది, గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులను ముందుగా ఆన్లైన్లో చేసుకుంటేనే వాటికి సంబంధించినటి నిధులు మంజూరు అవుతాయని విలేజ్ సెక్రెటరీ ప్రకాష్ అన్నారు, ఉపాధి హామీ ద్వారా గ్రామం నుంచి పొలాలకు వెళ్లడానికి మెటల్ రోడ్డు వేసుకోవడానికి ఆస్కారం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అహింసతో తుపాకులను గెలిచిన నాయకుడు ప్రపంచశాంతికి మంత్రం, సత్యాగ్రమ్ సిద్ధాంతం నేర్పించిన జాతిపిత మహాత్మా గాంధీని అన్నారు. బ్రిటిష్ వారితో ఎంతో పోరాడి భారతదేశానికి స్వతంత్రం రావడానికి ముఖ్య కారకుడైన జాతిపిత మహాత్మా గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ



టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, మండల యూత్ ప్రెసిడెంట్ రాజా వర్ధన్ రెడ్డి, ఆర్.ఎం.పి డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి,మల్లప్ప సౌకరి,జగదీశ్వర్,నర్సింలు, అంజిలప్ప, భీమప్ప, ప్రభాకర్, ప్రభాకర్, శ్రీను,రాములు, వసంతప్ప,బాలప్ప, లక్ష్మయ్య,నర్సింలు,వీరేశం నర్సింలు, మధు,జగ్గయ్య, అంజిలప్ప ప్రకాశం, రాములు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు. నవల్గా గ్రామపంచాయతీలో బుధవారం రోజు జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో మహాత్ముడి ఆశయ సాధనలో భాగంగా గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి పచ్చదనం పరిశుద్ధంలో భాగంగా శ్రమదానం చేసిన అనంతరం మహాత్ముడు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వెంకటేష్,నరసింహారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ గుప్తా, శారద నరసింహులు గౌడ్ శ్రీశైలం బీరప్ప రాజు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చీర శేఖర్**

**- ఎమ్మెల్యే సహకారంతో ఎంపీ ల్యాడ్స్ నుంచి వీధిలైట్ల మంజూరు**

యాచారం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చీర శేఖర్ అన్నారు. మండల పరిధిలోని మల్కీజుగూడలో దసరా పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ల్యాడ్స్ నుంచి గ్రామానికి 21 వీధిలైట్లు మంజూరైనట్లు శేఖర్ పేర్కొన్నారు. శేఖర్ మాట్లాడుతూ.. మౌలిక వసతుల కల్పన వల్లే గ్రామ అభివృద్ధి పురోగమిస్తుందని గ్రామాభివృద్ధిలో భాగంగా వీధిలైట్లు మంజూరు



చేయడం హర్షణీయమని అన్నారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే పరమావధిగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి చేకూరనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి జంగారెడ్డి, వరికుప్పల యాదయ్య, చీర మహేష్, వి. శ్రీనివాస్, నాగిల్ల దవలయ్య తదితరులు ఉన్నారు.

## సాయి నగర్ కాలనీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

### నిర్వహించిన సంక్షేమ సంఘ సభ్యులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో సాయి






నగర్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమము నిర్వహించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా కాలనీవాసులు యువకులు పిల్లలు పెద్దలు అందరూ స్వచ్ఛందంగా ఉత్సాహంతో వాడ వాడల పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి నగర్ కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జీవితం, బోధనలను ముఖ్యంగా పరిశుభ్రత సమాజ సంక్షేమం పట్ల నిబద్ధతను అహింస పరోధర్మం అని నమ్మి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చారని ఆయన అన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ మిషన్ ప్రాముఖ్యత గురించి కార్యక్రమములో వివరించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో పరిశుభ్రత స్ఫూర్తిని కొనసాగించాలని వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధులు డెంగు మలేరియా చికెన్ గున్యా వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘురాం రెడ్డి, సుజిత్ శ్రీనివాస్ రోజా విజయ్ కుమార్ మల్లికార్జున్ రెడ్డి గృహ సముదాయ అధ్యక్షులు కార్య నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## భారతదేశానికి స్వాతంత్రం సాధించిన అగ్రగన్యుడు మహాత్మా గాంధీజీ

### బాపూజీ సూక్తులు నేటి పాలనకు మార్గాలు అవే నిజమైన పాలనకు మార్గదర్శకాలు

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ ,మక్త మహబూబ్ పేట్ బీజేవైఎం నాయకులు గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
బాపూజీని ఫాలో అయ్యేవారు మనదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా చాలామంది ఉన్నారని తెలియజేస్తూ.ఆయన గొప్ప మాటలు ఎంతో మందికి ఓ స్ఫూర్తిదాయకం,తన అహింసా సందేశంతో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి మహాత్మా గాంధీ గా పిలవబడే మోహన్ దాస్ కరంచంద్ గాంధీ దేశ స్వతంత్రం కోసం శాంతి, అహింసలను ఆయుధాలుగా మలుచుకొని బ్రిటిష్ వారితో పోరాడి విశ్వ,విఖ్యాతిగాంచిన నాయకుడు అయ్యారని తెలుపుతూ మానవులంతా ఒక్కటే అందరూ సమానమే అన్న పరమ సత్యాన్ని ప్రసాదించి తెల్ల దొరల అహంకారాన్ని ఎదిరించిన బహుశాలి బాపూజీ జయంతి సందర్భంగా ఆయన ఆలోచనలు,సిద్ధాంతాలను తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రవి కుమార్ యాదవ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల గౌడ్, రాజేష్ గౌడ్,జె శ్రీనివాస్, లక్ష్మణ్ ముదిరాజ్, శివరాజ్ ముదిరాజ్,రామకృష్ణారెడ్డి, సురేష్ ముదిరాజ్,కిరణ్ రెడ్డి శివారెడ్డి, బాబు ముదిరాజ్,రాము,శంకరయ్య మల్లేష్ ,మన్యం,చందు, ప్రేమ్, ప్రవీణ్, గౌతమ్, నరేష్, గోపి , ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

ఇల్లందకుంట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుల "జాతిపిత మహాత్మాగాంధీ"



అని రామారావు అన్నారు. గాంధీజీ 155వ జయంతి సందర్భంగా గాంధిజీ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్వాతంత్ర సమరయోధులు భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ 120వ జయంతి సందర్భంగా లాల్ బహుదూర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైనిక పరంగా, వ్యవసాయపరంగా పటిష్ట పరిచిన దార్శనికుడు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ కిరణ్, మహేష్, గోపాల్ రెడ్డి, సాయి, రమేష్, రాజబాబు, రవికుమార్, రమేష్, ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు

ఇల్లందకుంట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : ఈ నెల మూడు నుండి 12వ తేదీ శనివారం వరకు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం



ఇల్లంధకుంట నందు దసరా ఉత్సవములను పురస్కరించుకొని శ్రీ శ్రీరామ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవముగా నిర్వహించబడుననీ ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇందులో భాగంగా ప్రతి రోజు ఉదయం శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, తీర్థ ప్రసాద వినియోగము జరుగునన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 10 గురువారం రోజున సద్దుల బతుకమ్మ పండగ. 12వ తేదీ శనివారం రోజున దసరా పండగ జరుగు నన్నారు. దసరా పండుగ రోజున శ్రీ స్వామి వారి ప్రధాన దేవాలయం నందు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, స్నాపన, తిరుమంజనా కార్యక్రమము నిర్వహించబడును మరియు వాహన పూజలు నిర్వహించబడునన్నారు. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ స్వామివారి గ్రామ దేవాలయములో శమీ వృక్ష పూజ జరిగిన అనంతరం శ్రీ స్వామి వారు అశ్వ వాహనం పై గ్రామ పురవీధులలో భక్తులకు దర్శనమిస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.

## గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య

జమ్మికుంట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : జమ్మికుంట గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ -బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ



155వ జయంతోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడారు. మహాత్మా గాంధీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్వతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపిన వ్యక్తి అని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్యూట్ ఇండియా పోరాటం, విదేశీ వస్తువుల తిరస్కరణ మరియు గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహాత్మా గాంధీ సిద్ధాంతాలను వారి యొక్క ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు వదిలి చేనేత దుస్తులు వాడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్, యగ్గని శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, బుర్ర కుమార్ గౌడ్, దేవేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి- రాజమల్లు.

సుల్తానాబాద్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) భారతదేశం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ, రాజమల్లు, అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పాలకవర్గంతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, అనంతరం మాట్లాడుతూ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని శాంతి మార్గమే లక్ష్యమని ఎంచుకున్న వ్యక్తి ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్లు నిషాద్ రఫిక్, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి మల్లయ్య ,అనుమల అరుణ బాబురావు, రెవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ అలీమొద్దిన్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, పల్ల సురేష్, తో పాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.



# మహాత్ముడి స్మరణలో ప్రణవ్

### స్వాతంత్రం కోసం మహాత్ముడు చేసిన సేవలు మరువలేనివి

### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

హుజూరాబాద్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్. అనంతరం



జమ్మికుంట మండలం వావిలాల ఖాదీ గ్రామద్యోగ ప్రతిష్ట సంస్థ సందర్శించి, నిర్వహకులతో కలిసి రాట్నం మీద నూలువడికిన ప్రణవ్. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. బ్రిటిష్ పాలకుల నుండి విముక్తికొరకు, సత్యమార్గంలో గాంధీ చేసిన సేవలు మరువలేనివనీ అన్నారు. ప్రతీ ఏటా నిర్వహించే అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. గాంధీ ద్వారా నెలకొల్పబడిన ఈ ఖాదీ బండార్ సంస్థ 1929లో ప్రారంభమై,1983లో మెట్ పల్లి నుండి విడిపోయి సొంత సంస్థగా ఏర్పడిందనీ, తొలిసారిగా ఏర్పడిన ఈ సంస్థకు మాజీ ప్రధాని పివి నరసింహరావు చైర్మన్ గా కొనసాగారన్నారు. తదనంతరం వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావ్ సుదీర్ఘ కాలంగా చైర్మన్ గా కొనసాగారనీ, ఖాదీ కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకువచ్చి



ఈ సంస్థ అభివృద్ధికి రాజేశ్వర్ రావు దోహదపడ్డారనీ గుర్తుచేశారు. ప్రజల్లోకి ఖాదీ యొక్క విశిష్టతను గ్రామ గ్రామాన తెలుసుకోవడానికి అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం చేస్తారని నిర్వాహకులు తెలిపారు. తనుగుల...ఆరు గ్రామాలకు సంబంధించిన తనుగుల చెరువును ప్రణవ్ సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పూర్తిగా దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలుపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతులకు సంబంధించిన విషయం కాబట్టి ఎలాంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , అక్టోబర్ 2(ప్రజాజ్యోతి) జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పిలుపునిచ్చారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



జరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యేం హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అహింస మార్గంలో ఆంగ్లేయులను తరిమికొట్టి దేశ స్వాతంత్రాన్ని సాధించిన మహెూన్న వ్యక్తి అని అన్నారు.దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప దేశభక్తుడు గాంధీజీ అని కొనియాడారు.గాంధీజీ అడుగుజాడల్లో పనిచేయాలని, ప్రతి ఒక్కరు కూడా గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలిపించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఏ సి పి రమేష్, రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

వీణవంక అక్టోబర్ 02:( ప్రజా జ్యోతి) వీణవంక మండల పరిధిలోని ఎల్బాక గ్రామానికి చెందిన బొల్లం దేవేందర్ రెడ్డి 27 అను హుజురాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం



వచ్చినప్పటికీ తనకింకా పెళ్లి కావడం లేదని,పెళ్లి సంబంధాలు రావడం లేదని, జీవితంలో ఇక పెళ్లి కాలేదేమోనని మానసికంగా,కృంగిపోయి, జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి సమయంలో గడ్డి మందు తాగగా గమనించిన బంధువులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం అశ్విని ఆసుపత్రి ఎల్లారెడ్డిపేటకు తీసుకొని పోగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం చనిపోయినాడు అని మృతుని తండ్రి బొల్లం సంపత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల అర్బన్ అక్టోబర్ 02,ప్రజాజ్యోతి : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు 1వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉ




ంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పేర్కొన్నారు.ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన బుర్ర కుమార్

హుజురాబాద్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో 28వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బుర్ర కుమార్ గౌడ్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు బుర్ర కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ



సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పార్టీలో క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే నాయకులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, జిల్లా నాయకుడు మేకల తిరుపతి, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సొల్లు దశరథం, ప్రతాప నాగరాజు పటేల్, ఉప్పు శ్రీనివాస్ పటేల్ ల ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగిందని బుర్ర కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కె రన్

### నేషనల్ యాంటి డ్రగ్ డే సందర్భంగా మారథాన్

**జెండా ఊపి ప్రారంభించిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ సీఐ తిరుమల్ గౌడ్**

హుజూరాబాద్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : సాహితి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు బుధవారం హుజూరాబాద్ పట్టణంలో నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవేర్నెస్ కార్యక్రమం 2కె రన్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ సీఐ తిరుమల్ గౌడ్ జెండా ఊపి మారథన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని.. అటువంటి యువతను మంచి మార్గాలలో నడపడం కోసం సాహితి ఫౌండేషన్ చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని అన్నారు. విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు బానిసలుగా, కుటుంబాలకు లేకుండా, మత్తుకు మారి కుటుంబానికి ఆసర కాకుండా పోతున్నారని. సమాజాన్ని రక్షించాల్సిన విద్యార్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని. అటువంటి యువతకు మార్గదర్శకంగా సాహితి ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

జమ్మికుంట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు మహాత్మ గాంధీ



విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ నేటి ఆధునిక సమాజంలో అయన చూపిన బాటలో యువత నడవాలని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో అన్ని ప్రజాస్వామ్య దేశాలు గాంధీ మహాత్ముడు చూపిన ఆదర్శాలను పాటిస్తాయన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఓడించడం పెద్ద పని విషయం కాదు.. భారత దేశంలో ఉన్న భిన్న మతాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులతో ఉన్న వారిని ఒక తాటిపై తీసుకువచ్చి సత్యం, అహింస అన్న ఆయుధాలతో భారతదేశ స్వాతంత్ర్యానికి మూలకారకుడిగా నిలిచాడన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాలు చేసిన మహెూన్నతమైన వ్యక్తి అని అన్నారు. బ్రిటీష్ వాళ్ళను భారత్ చోడో.. అని, భారతీయులను కారో యా మరో.. అంటూ నినాదించి స్వాతంత్ర్యం ఏర్పడడానికి మూలకారాకుడయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : గాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ చౌరస్తా నందు జాతిపిత మహాత్మాగాంధి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన





అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శివాలయం పరిసరాలలో చెత్తను శుభ్రం చేసి, సివిల్ హాస్పిటల్ దగ్గర మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు. అనంతరం ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎండీ అయాజ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న-కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దేశిని సదానందం, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి

కొడిమ్యాల,అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి): మండలం పూడూరు గ్రామపంచాయతీ పరిధిలో గతంలో జరిగిన అవకతవకలపై గ్రామసభ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని బుధవారం రోజున స్థానిక నాయకులు ఎంపీడీవో స్వరూప కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ



పంచాయతీ పరిధిలో గత పాలకుల హయాంలో జరిగిన అవినీతి,పంచాయతీకి సంబంధించిన భూమి అన్యాక్రాంతంపై గ్రామ సభలో చర్చించి సమస్య పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు.నాయకులు కడారి మల్లేశం,రా%శీ%రెడ్డి,ముమ్మాడి రామస్వామి,తాజా మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

జగిత్యాల అక్టోబర్02, ప్రజాజ్యోతి: మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి దగ్గర గాంధీజీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ తరపున పూలా మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, మామిడాల రాజగోపాల్, ఇట్యాల రాము,ధర్మేందర్, కదర్ల లావణ్య మామిడాల కవిత,సుజాత, నిఖిల్ సుమంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ఇల్లందు, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:
ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య





పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని సూచించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇద్దరు పారిశుద్ధ కార్మికులకు రూ. 5 లక్షల హెల్త్ బీమా కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మేనేజర్ అంకు షావలి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజామ్, పత్తి స్వప్న, అంకెపాక నవీన్ కుమార్, కలవల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి ప్రపంచ శాంతికి గాంధీ సిద్ధాంతాలే శరణ్యం

ఇల్లందు, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:
నేటి ప్రపంచ శాంతికి గాంధీ సిద్ధాంతాలే శరణ్యమని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వై. చిన్నప్పయ్య పేర్కొన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతిని





పురస్కరించుకొని చరిత్ర విభాగం అసిస్టెంట్ ప్రొ. జి. శేఖర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహనికి పూలుమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రాన్ని తీసుకురావడంలో గాంధీజీ పాత్ర అపూర్వనీయమని కొనియాడారు. మనిషి నైతిక సాధించినప్పుడే మానవ అభివృద్ధికి విలువ ఉంటుందని చెప్పినా గాంధీ ఆలోచనను విద్యార్థులు స్వీకరించి సమాజ శ్రేయస్సు కోసం విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. గాంధీ సేవ, త్యాగం, పోరాట సిద్ధాంతాలను తెలిపారు. అనంతరం గాంధీజీ విగ్రహం సమీపంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జి. శేఖర్, పి ప్రభాకర్ రావు, డా. బి శ్రీదేవి, డా. బి నాగేశ్వరరావు, పి. కృష్ణవేణి, డా. రాకేష్ శ్రీరామ, టి. రాజు, బి. సరిత, టి. సురేంద్ర కుమార్, ఎస్. ఈశ్వర్, వై. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బేతంపూడి రెవెన్యూ లో సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

### బేతంపూడి నుంచి కుంటల్ల గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మించాలి: ంరేపాకుల శ్రీనివాస్

టేకులపల్లి, అక్టోబర్02 ప్రజాజ్యోతి :
బేతంపూడి రెవెన్యూ లో సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కుంటల్ల గ్రామం లో జరిగిన శాఖ మహాసభ లో ఆయన మాట్లాడుతూ అనేక మంది దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని



ఆరోపించారు. ప్రతి రైతు భూమి సర్వే చేసి పట్టా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల వాస్తవంగా భూములు కలిగిఉన్న రైతులకు పట్టాలు అందలేదని విమర్శించారు. అదేవిధంగా కుంటల్ల, బేతంపూడి గ్రామాల మధ్య ఉన్న వాగు పై బ్రిడ్జి నిర్మించాలని కోరారు, అనేక సంవత్సరాలుగా బ్రిడ్జి కోసం ప్రజల ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే కాలంలో భూ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని శాఖ మహాసభ లో తీర్మానం చేశామని చెప్పారు. కుంటల్ల గ్రామ శాఖ కార్యదర్శి గా బుగ్గ రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

పాల్వంచ, అక్టోబర్ 02, ప్రజాజ్యోతి :



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఏపీవో పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ జీవితం ఒక స్ఫూర్తిదాయకం

ఇల్లందు, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:
మహాత్మా గాంధీజీ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ పేర్కొన్నారు.



బుధవారం మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకొని వారి విగ్రహాలకు పూలమాలలు నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న భారతదేశం సమైక్యత శాంతి సందేశాలతో మాత్రమే సాధ్యమన్నారు. జై జవాన్... జై కిసాన్ సృష్టి కర్త లాల్ బహదూర్ శాస్త్రి అని తెలిపారు. సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన ఘనత జాతిపిత మహాత్మాగాంధీకే దక్కిందన్నారు. భారత దేశ రెండో ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి కొంత కాలమే పనిచేసినప్పటికి భారతీయ యువనికానికి తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, దేవి లాల్ నాయక్, శీలం రమేష్, బావుసింగ్, ఎండి జాఫర్ హుస్సేన్, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, ఎంటెక్ మహేందర్, సాతల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, ఆదూరి రవి, కాసాని హరిప్రసాద్ యాదవ్, ఘాజి, సంద ప్రవీణ్, పోబోలు మణి కిరణ్, సన రాజేష్, మునిగంటి శివ, గంగ్రతి చంద్రావతి, నారాయణమ్మ, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, బి సత్యనారాయణ, పాలడుగు రాజశేఖర్, పొందూరి లక్ష్మీనారాయణ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో విద్యార్థులను విజేతలుగా నిలవాలి

ఇల్లందు, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:
పోటీ ప్రపంచంలో విద్యార్థులను విజేతలుగా నిలవాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వై. చిన్నప్పయ్య కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ తృతీయ సంవత్సర విద్యార్థి బి చంద్రశేఖర్ ఈ నెల 1న



వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో జరిగిన ఫుట్ బాల్ పోటీలలో పాల్గొని విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ టీంకు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య, తెలియజేశారు. కళాశాలలో విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్యతో పాటు శారీరకంగా, మానసికంగా పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలిపే ప్రయత్నంలో భాగంగా విద్యార్థులకు వైజ్ఞానిక, సాంస్కృతిక, పర్యాటక, క్రీడా, మానసిక అంశాలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి నైపుణ్యాన్ని బట్టి వారికి అధ్యాపకుల ద్వారా ప్రోత్సాహాన్ని అందిస్తామని, రాబోయే కాలంలో కళాశాలను అనేక అంశాలలో రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో నిలబెట్టే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.
కాకతీయ విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ టీమ్ కు ఎంపికైన చంద్రశేఖర్ కు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహించే విధంగా ముందుకు వెళ్లాలని, చంద్ర శేఖర్ కు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. ఇల్లందు పట్టణానికి చెందిన ముఖ్య చంద్రశేఖర్ అండర్ 17 ఖమ్మం జిల్లా తరఫున నల్గొండలో జరిగిన పోటీలలో పాల్గొన్నాడని, సింగరేణి ఫుట్ బాల్ క్లబ్ తరఫున కరీంనగర్, వనపర్తి, ఖమ్మం, మందమర్రి, మణుగూరు, మంచిర్యాల, భద్రాచలం వంటి ప్రాంతాలలో జరిగిన ఫుట్ బాల్ పోటీలలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ టీం తరఫున కేరళ రాష్ట్రంలో కాలికట్ లో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలలో పాల్గొన్నాడని, 2023-24 విద్యా సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరు యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ ఫుట్ బాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించాడని పేర్కొన్నారు. 2024- 25 విద్యా సంవత్సరంలో కూడా కాకతీయ విశ్వవిద్యాలయం ఫుట్ బాల్ టీం తరఫున ఇంటర్



యూనివర్సిటీ సౌత్ జోన్ కు మెయిన్ స్ట్రాపర్ గా ప్రాతినిధ్యం వహించనున్నాడని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున సిఎం కప్ 2024 మే నెలలో హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పోటీలలో పాల్గొన్నాడని, 2023 సంవత్సరంలో సీనియర్ ఇంటర్ డిస్టిక్ ఖమ్మం జిల్లా తరఫున వనపర్తి, 2024- 25 సంవత్సరంలో సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖమ్మం జిల్లా తరఫున రామగుండంలో నిర్వహించిన పోటీలలో పాల్గొన్నాడని తెలిపారు. 2024 హైదరాబాదులో తెలంగాణ సూపర్ డివిజన్ శివలాల్ కుమార్ టాప్ ఫోర్ ఫుట్ బాల్ టీములలో బి డివిజన్ టీంకు మెయిన్ స్ట్రాపర్ గా ప్రాతినిధ్య వహించాడని తెలిపారు. అదేవిదంగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కన్వీనర్ జి. శేఖర్ క్రీడాకారుడు చంద్రశేఖర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## మహాత్మా గాంధీకి పాల్వంచ కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

పాల్వంచ, అక్టోబర్ 02, ప్రజాజ్యోతి :
మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నూకల రంగారావు మాట్లాడుతూ..ఈనాడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామంటే అది మహాత్ముని




చలవేనని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి.జిల్లా అధ్యక్షుడు ఎస్.ఏ.జలీల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాల్వ భాస్కర్, టి.యు.ఎఫ్ జిల్లా కన్వీనర్ యం. డి. మంజూర్, కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, రాము నాయక్, భువన సుందర్ రెడ్డి, సీతారాం రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, చింతా నాగరాజు, దొప్పలపూడి సురేష్ బాబు, కొమ్మరాజు విజయ్,




నల్లమల సత్యం, పట్టణ ఓబిసి అధ్యక్షులు బి.ఎన్ చారి, రూరల్ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, మండల మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఖాజా మియా, జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే దస్తగిరి, కాంగ్రెస్ నాయకులు కిలారు నాగ మల్లేశ్వర రావు, ఏలూరి రామారావు, ఓలపల్లి రాంబాబు, అబ్దుల్లా, భార్గవ్, అద్దంకి బాబు, నాయకులు ఎస్కే చాంద్, సాంబయ్య, బాలు, హుస్సేన్ నాయక్, ఇజ్జగాని రవి గౌడ్, లాలు నాయక్, జల్లారపు నాగేశ్వరావు, ఆవుల మధు, పాపారావు, లింగ్యా నాయక్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలే మనందరికీ స్ఫూర్తి

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 02, ప్రజాజ్యోతి :
భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు గాంధీజీ ఆశయాలే భారతీయులందరికి స్ఫూర్తిదాయకం అని డీసీఎంఎస్ చైర్మన్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మార్కెట్ లోని గాంధీ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్కెట్ లో సద్భావనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ..గాంధీజీ సత్యం, అహింస, సమరస్య విధానాలు, స్వాతంత్ర్యం సమపార్జించడంలో ప్రజలందరికి మార్గదర్శకంగా నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన ఉద్యమం నేటి సమాజంలో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. గాంధీజీ ఆశయాల కనుగుణంగా ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో పయనించాలని కొత్వాల అన్నారు.

**- లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహనికి నివాళులు**

భారతదేశం రెండవ ప్రధానిగా పాలన చేసిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పాల్వంచ శాస్త్రి రోడ్ లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రజలకోసం అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐఎన్టీయుసీ అధ్యక్షుడు ఎస్.ఏ. జలీల్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షుడు పెండ్యాల కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు మేదరిమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్, ఎస్విఆర్కె ఆచార్యులు, కనగాల నారాయణ, జమ్ముల సీతారాంరెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, కందుకూరి రాము, అడ్వకెట్ శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, పాబోలు నాగేశ్వరరావు, పి. నరహరి, ఎస్ కె చాంద్ పాషా, చింతా నాగరాజు, కాపా శ్రీను, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, పైడిపల్లి మహేష్, వజ్జల రాము, ఉ ఒడేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్ రావు, శనగా రాంచందర్ రావు, మస్నా శ్రీనివాస్, భట్టు వీరు, యమ్మన మల్లికార్జున్, మాలోత్ కోటి నాయక్, ఓలపల్లి రాంబాబు, తిరుమల రమేష్, ఎస్ కె బాషా, కిలారు నాగమల్లేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీ స్ఫూర్తితో పరిశుభ్రత సాధించే పనిని నిరంతరం కొనసాగించాలి

పాల్వంచ, అక్టోబర్ 02, ప్రజాజ్యోతి :
మహాత్మా గాంధీ స్ఫూర్తితో పరిశుభ్రత సాధించే పనిని నిరంతరం కొనసాగించాలని అదనపు కలెక్టర్ (ఎల్బీ), డి ఆర్ డి ఓ విద్యా చందన సూచించారు. "స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధి పెద్దమ్మతల్లి ఆలయం వద్ద శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పూలమాలవేసి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మాట్లాడుతూ.. ప్రతి





ఒక్కరూ వారంలో కనీసం రెండు గంటలు శ్రమదానం చేయాలని సూచించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 17న ప్రారంభమై గాంధీ జయంతి వరకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని సూచించారు. అనంతరం జగన్నాధపురం మల్టీపర్పస్ వర్కర్లకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవో రజనీకుమారి, ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ నారాయణ, ఎస్ బి ఎం కన్సల్టెంట్ రేవతి, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం రాంబాబు, కార్యదర్శి సాయిరాం, ఈసీ పుల్లయ్య, టిఏ శ్రీను, శంకర్, సీసీలు శ్రీను, పద్మ, రవికుమార్ డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పక్కదారి పట్టించే ప్రయత్నం

- ఆరు గ్యరంటీలను వెంటనే అమలు చేయాలి
- రైతు రుణమాఫీ, భరోసా విడుదల చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

పాల్వంచ, అక్టోబర్ 02, ప్రజాజ్యోతి :
దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను దృష్టి మళ్లించేందుకు ప్రత్యేక అంశాలను సృష్టిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ గుడివాడ రామలక్ష్మణుల భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం




జమిలి ఎన్నికల నినాదంతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తోందని, దేశ సంపదను కొల్లగొట్టి పెట్టుబడిదారీ, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఇటీవల జరిగిన అంబానీ కుమారుడి పెళ్ళికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆ సొమ్ము అంత పేద ప్రజలది కదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేశామని చెప్పుకున్న ప్రభుత్వం ఇంకా యాభై శాతం రైతులకు రుణమాఫీ కాలేదని విమర్శించారు. రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసా కాలనీ కి చెందిన కాకటీ యూసఫ్ బీఎస్పీ చేరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, భూక్యా సరోజ, శివ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలా...? పని పిల్లలా...?

టేకులపల్లి, అక్టోబర్ 02, ప్రజాజ్యోతి :
టేకులపల్లి మండలంలోని బద్దూతండా నూతనంగా నిర్మించిన ఏకలవ్య పాఠశాలలోచదువుతున్న విద్యార్థుల చేత వాటర్ క్యాన్లు, క్యాంటీన్లో భోజనం సరఫరా తరిదర పనులు చేస్తున్న తీరు చూస్తుంటే వారు బడి పిల్లలా..? లేక





పని పిల్లలా...? అన్న ప్రశ్న చూపరులకు కలిగింది. విషయంలోకి వెళ్తే టేకులపల్లి మండలంలోని బద్దూ తండ ఏకలవ్య పాఠశాలలో నూతన భవన ప్రారంభోత్సవానికి కాంట్రాక్టు వర్కర్లను పెట్టి చేపించాల్సిన పనులను, చదువుకోవడానికి వచ్చిన పేద గిరిజన బిడ్డలైన విద్యార్థులతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి వాటర్ క్యాన్లు, క్యాంటీన్లో ఇస్తరాకులు, క్యాంటీన్లో భోజన సరఫరా కార్యక్రమాలు విద్యార్థులతో చేపిస్తున్న ఏకలవ్య ప్రిన్సిపాల్ ఇలా పనులు చేపియడం వల్ల, అభం శుభం తెలియని విద్యార్థులు స్కూల్ అన్న, చదువు అన్న ఏదో తెలియని భయం..! పాఠశాలకు వెళ్తే పనులు చేయాల్సి వస్తుందని ఒక భావన పిల్లల నాటుకో పోతుంది. విద్యాలయంలో పిల్లలను ఇదేవిధంగా వెట్టి చాకిరి చేపిస్తారేమో అని అనుమానానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. పర్యవేక్షించాల్సిన అధికారుల సైతం మౌనంగా ఉ ఒడటం దేనికి సంకేతము అర్థం కాని ప్రశ్నగామారింది. అంతేకాకుండా ఢిల్లీ నుంచి నియమితులైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బోధించిన పాఠాలు అర్థం అవ్వక ఎవరికి చెప్పుకోవాలో తెలియకమనోవేదనకు గురవుతున్నారని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు.

# డిజిటల్ మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
దేశవ్యాప్తంగా డిజిటల్ మీడియా విస్తరించిన నేపథ్యలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మీడియా రంగాన్ని వెంటనే గుర్తించాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) డిమాండ్ చేసింది. ఉత్తర ప్రదేశ్ లోని మథుర(బృందావన్)లో గల వ్రిందా ఆనందం రిసార్ట్స్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మూడు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో దేశవ్యాప్తంగా జర్నలిస్టుల, మీడియా రంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపి పలు తీర్మానాలు చేశారు. సమావేశాల్లో ఆమోదించిన పలు తీర్మానాలను ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బుధవారం నాడిక్కడ మీడియాకు వెల్లడించారు. డిజిటల్ మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అందులో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రెడిటేషన్ కార్డులు,ఇతర సదుపాయాలు ఇవ్వాలని జాతీయ కౌన్సిల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. డిజిటల్, శాటిలైట్, యూట్యూబ్ చానళ్ళు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో హింస, విద్వేషం, అశ్లీలత, పిల్లలపై జరిగే అమానవీయ సంఘటనలు వంటి వార్తలను ప్రసారం చేయకుండా స్వీయ నియంత్రణ పాటించాలని సమావేశం సూచించింది. డిజిటల్ వినియోగదారుల హక్కులు, సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా, వీడియో ఆధారిత మల్టీ మీడియా, కంప్యూటర్ జనరేటెడ్ న్యూస్ వెబ్ సైట్లు, న్యూస్ యాప్ లలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ ప్రభుత్వాలు గుర్తించాలని జాతీయ కౌన్సిల్ సమావేశాలు విజ్ఞప్తి చేశాయి. డిజిటల్ మీడియా వివిధ అంశాలపై ప్రశ్నించడం, మాట్లాడడం, రాయడం కొనసాగిస్తూనే ఉండాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఉండాలని, ప్రభుత్వ కార్యకలాపాలు సేకరించి ప్రజలకు అందించేందుకు తోడ్పడాలని సమావేశం సూచించినట్లు వారు తెలిపారు. మీడియా స్వతంత్ర, నిష్పాక్షిక, సాహసపూర్వక వ్యవస్థగా కొనసాగుతూ, ప్రజల ప్రతీ శబ్దాన్ని వినిపించేలా కృషి చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. కేరళ,తమిళనాడు,ఉత్తర ప్రదేశ్,ఢిల్లీ రాష్ట్రాలు ఆన్ లైన్ జర్నలిస్టులకు గుర్తింపు ఇవ్వడం, జర్నలిస్టులకు అధికారిక ప్రెస్ అక్రెడిటేషన్, సమావేశాల్లోకి ప్రవేశం వంటి సదుపాయాలు కల్పించడాన్ని జాతీయ కౌన్సిల్ సమావేశాలు స్వాగతిస్తూ, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో మీడియా కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసి, డిజిటల్, వెబ్ మీడియా జర్నలిస్టులను ఇందులో చేర్చాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వాలు పాత్రికేయులను



నియంత్రించే అంశంపై సమావేశాల్లో సుదీర్ఘ చర్చ జరిగింది.

అదేవిధంగా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, జాతీయ పెన్షన్ విధానం తీసుకురావాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే.విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా జరిగిన ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర గవర్నర్ ఆరీఫ్ మహ్మద్ ఖాన్ ప్రారంభించగా ముగింపు సమావేశాల్లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, యూపీ రాష్ట్ర మంత్రి ధారాసింగ్ చౌహాన్ పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాపంగా దాదాపు ఐదు వందల మందికి పైగా జర్నలిస్టు ప్రతినిధులు హాజరైన ఈ సమావేశాలలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఉపాధ్యక్షులు మోహన్ కుమార్, కార్యదర్శులు నమ్రత బోరా, సంతోష్ చతుర్వేది, పులిపలుపుల ఆనందం, కే.శాంతకుమారి, కే.విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కే మిశ్రా, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్ అండ్ న్యూస్ ఏజెన్సీస్,పీజీఐ ఎంప్లాయీస్ యూనియన్స్ అధ్యక్షుడు డాక్టర్ ఇందుకాంత్ దీక్షిత్, సెక్రటరీ జనరల్ బలరామ్ యాదవ్ తదితరులు ప్రసంగించారు.

# కీలక నిర్ణయాలు తీసుకున్న పిసి జ్యువెలర్ లిమిటెడ్ బోర్డ్

## - 1:10 స్టాక్ స్ప్లిట్, బిఓఐ ఓటిఎస్ ప్రతిపాదనను ఆమోదించిన బోర్డు

ఖైరతాబాద్, అక్టోబర్2(ప్రజాజ్యోతి) :
భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రముఖ ఆభరణాల రిటైల్ సంస్థలలో ఒకటైన పిసి జ్యువెలర్ లిమిటెడ్ 1:10, సబ్ డివిజన్ నిష్పత్తిలో ఇప్పటికే ఉన్న ఈక్విటీ షేర్ల సబ్ డివిజన్,స్ప్లిట్‌ను తమ బోర్డు ఆమోదించినట్లు ప్రకటించినదని సంస్థ ప్రతినిదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1 షేర్ నుండి 10 షేర్లలో ప్రతి ఈక్విటీ షేర్ ప్రతిపాదిత సబ్-డివిజన్ స్ప్లిట్ కోసం సభ్యుల ఆమోదం పొందిందని, కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ క్యాపిటల్ క్లాజ్ తదనుగుణంగా మార్పు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తీసుకోబడుతుందని పేర్కొన్నారు. ఆగస్ట్ 8, 2024న జరిగిన ఎక్స్‌ట్రా-ఆర్డినరీ జనరల్ మీటింగ్‌లో సభ్యుల ఆమోదం మేరకు బిఎస్ఇ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుండి పొందిన 'ఇన్ ప్రిన్సిపల్ అప్రూవల్స్' ప్రకారం, ప్రిఫరెన్షియల్ ద్వారా 11.50 కోట్ల పూర్తిగా కన్వర్టబుల్ వారెంట్ల కేటాయింపు ప్రమోటర్ గ్రూప్ కేటగిరీకి చెందిన ప్రతిపాదిత కేటాయింపుదారులలో ఇద్దరికి ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ప్రాతిపదికన కేటాయింపు చేసిందని పేర్కొన్నారు. ఇటీవల, కంపెనీ సమర్పించిన వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటిఎస్) ప్రతిపాదనకు బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఆమోదాన్ని తెలియజేసినట్లు కంపెనీ ప్రకటించిందని పేర్కొన్నారు. కంపెనీ బకాయిలు చెల్లించడానికి ఓటిఎస్‌ని ఎంచుకుందని, ఆమోదించబడిన ఓటిఎస్ నిబంధనలు, షరతులు సెటిల్‌మెంట్ కింద చెల్లించవలసిన నగదు ఈక్విటీ భాగాలు, సెక్యూరిటీల విడుదల తనఖా పెట్టిన ఆస్తులు మొదలైనవి ఈ ఆమోదంతో మొత్తం పద్నాలుగు కన్సార్టియం సభ్య బ్యాంకులు కంపెనీ గతంలో సమర్పించిన ఓటిఎస్ ప్రతిపాదనను ఆమోదించాయని తెలిపారు. కంపెనీ తన వినియోగదారుల విశ్వసనీయతను తిరిగి పొందడం ప్రారంభించిందని, దీని ఫలితంగా దాని టాప్‌లైన్ లాభదాయకతలో విపరీతమైన వృద్ధి ఏర్పడిందని పేర్కొన్నారు.

# 1:10 స్టాక్ స్ప్లిట్‌ని ఆమోదించిన సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ బోర్డ్

బంజారాహిల్స్, అక్టోబర్2(ప్రజాజ్యోతి) :
కెమికల్ ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రముఖ సంస్థ సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ ఈక్విటీ షేర్లను సబ్ డివిజన్ స్ప్లిట్, అంటే 1 షేరును 10గా విభజించే ప్రతిపాదనను బోర్డు ఆమోదించినట్లు ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కంపెనీ ఒక కొత్త అనుబంధ సంస్థ సుదర్శన్ మావెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌ను చేర్చిందని, అనుబంధ సంస్థ ప్రధాన లక్ష్యం అన్ని రకాల ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, ఆయుర్వేద, ఆహార సప్లిమెంట్ ఉత్పత్తులను తయారు చేయడం, రూపొందించడం, ప్రాసెస్ చేయడం, అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, దిగుమతి చేయడం, ఎగుమతి చేయడమేనని పేర్కొన్నారు. అంతకుముందు, జూలైలో, కంపెనీ ప్రమోటర్లకు కన్వర్టిబుల్ వారెంట్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ ఆమోదం తెలిపిందని, షేర్లు, వాటాదారుల ఆమోదానికి లోబడి అవసరమైన ఇతర ఆమోదాలకు లోబడి కంపెనీ ఈక్విటీ షేర్లను సబ్ డివిజన్ స్ప్లిట్ చేయడానికి బోర్డు ఆమోదించిందని పేర్కొన్నారు. సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ రసాయన, ఔషధ పరిశ్రమలలో ప్రముఖ పేరును సంపాదించిందని, ప్రమోటర్లు హేమల్ వి మెహతా, సచిన్ మెహతా నేతృత్వంలో సమిష్టిగా 25 సంవత్సరాల పరిశ్రమ అనుభవాన్ని కలిగి ఉన్నారని, కంపెనీ స్పెషాలిటీ కెమికల్స్ బల్క్ డ్రగ్స్‌లో బలమైన పునాదిని ఏర్పాటు చేసిందని తెలిపారు. సమగ్ర రసాయన ఔషధ కంపెనీని సృష్టించడం కోసం వారి దృష్టి సంస్థ వృద్ధికి ఆజ్యం పోసిందని విశ్వసనీయత ఆవిష్కరణల కోసం ప్రత్యేక ఖ్యాతి గడిస్తుందని పేర్కొన్నారు.

# ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ

మొదటిపేజీ తరువాయి..

క్రియాశీలంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచీ ఆమోదం పొందిందని వెల్లడించారు. దీంతో బిహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు.



కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించాం. అయితే.. ఈ పార్టీకి నాయకత్వం మాత్రం నా చేతుల్లో లేదు. రెండేళ్లుగా దీని కోసం శ్రమించిన వారే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా బిహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా భాజపాకు మాత్రమే ఓటు వేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంప్రదాయం అంతం కావాలి. మా పార్టీ రాజవంశానికి చెందినది కాదని అన్నారు. జన్ సురాజ్ పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించినట్లు వెల్లడించారు. భాజపాతో కలిసి తమ పనిచేస్తుందంటూ కొన్ని విపక్షాలు చేస్తోన్న ఆరోపణలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. బిహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పునకు పిలుపునిచ్చిన పీకే.. విద్యారంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను సాధించేందుకు రాబోయే పదేళ్లలో రూ.5లక్షల కోట్లు అవసరమవుతాయని చెప్పారు.

# గాంధీ జయంతి సందర్భముగా అల్పాహార పంపిణి

కరీంనగర్(ప్రజాజ్యోతి):
కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ఆధ్వర్యములో మహాత్మా గాంధీ 155వ జయంతి





వేడుకలు ఘనముగా నిర్వహించడం జరిగింది, స్థానికి గాంధీ చౌరస్తా లో గల గాంధీ విగ్రహానికి అధిక సంఖ్యలో చేరుకున్న ఆర్య వైశ్యులు పూలతో నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యములో 250 మందికి అల్పాహార పంపిణి చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ మరియు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ మాట్లాడుతూ మహనీయుని సేవలను గుర్తు చేస్తూ వారి అడుగు జాడల్లో మనందరం నడవాలని తెలిపారు, ఈ కార్యక్రమములో జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్,పట్టణ ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, సూద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర



సురేష్, పెద్ది విద్యాసాగర్, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయికృష్ణ, కన్న సాయి, రాహుల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి, పబ్బ జ్యోతి, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మెహర్,ఎలగందుల మునిందర్, అలిమేళ్ల మల్లికార్జున్, శివనాతుని శ్రీనివాస్, తోడుపునూరి రాకేష్ కుమార్,మంచాల సుధాకర్, తోడుపునూరి హరి, కైలాస నవీన్,తోడుపునూరి తిరుపతి, పాత నాగభూషణం దేవిశెట్టి నవీన్, పైడ రవి, జిల్లా జగదీష్, ప్రదీప్,అభ్యుదయ సంఘాల అధ్యక్షులు దొంతుల మనోహర్, పైడ శ్రీనివాస్, కొల్లూరి హరిప్రసాద్, పెద్ది శ్రీనివాస్, యాంసాని అశోక్ ,రాధా కృష్ణ మరియు వివిధ ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఎస్బీఐ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా గాంధీ జయంతి, స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాల నిర్వాహణ

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
స్వచ్ఛతా హి సేవా 2024 ప్రచారంలో భాగంగా ఈరోజు గాంధీ జయంతి/స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా SBI హైదరాబాద్ సర్కిల్ తన స్థానిక ప్రధాన కార్యాలయం మరియు చుట్టుపక్కల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించింది. SHS 2024 యొక్క మూడు స్తంభాలు (స్వచ్ఛతా కి భాగీదారి, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్రస్ సురక్షా శివిర్) రాష్ట్రంలోని రమైన చెత్త మచ్చలు (బ్లాక్ స్పాట్స్) క్లియర్ చేయడానికి మెగా క్లీనెస్ డ్రైవ్‌లుగా గుర్తించబడ్డాయి. అలాగే, ప్రాంత సుందరీకరణ మరియు మాతృభూమి రక్షణపై దృష్టి సారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "ఏక్ పెడ్ మా కే నామ్" ప్రచారం కింద సర్కిల్ 15000 చెట్ల పెంపకాన్ని చేపట్టింది. శ్రీ రాజేష్ కుమార్ సఫాయిమిత్రల సేవలను అభినందించారు. సమాజానికి వారు చేసిన సేవలకు గుర్తింపుగా సఫాయిమిత్రలందరినీ ఘనంగా



లీడ్ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా సెప్టెంబర్ 14 నుండి ప్రారంభమై ఈ రోజు అక్టోబర్ 2 వరకు ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి చీఫ్ జనరల్ మేనేజర్, శ్రీ రాజేష్ కుమార్, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు మరియు ఇతర సీనియర్ అధికారులు నాయకత్వం వహించారు. సుల్తాన్ బజార్ & గుజరాతీ గల్లీలోని ఎల్‌హెచ్‌ఓ ప్రాంగణం & రద్దీగా ఉండే వాణిజ్య ప్రాంతాల చుట్టూ నిర్వహించబడిన క్లీన్‌నెస్ డ్రైవ్‌తో రోజు ప్రారంభమైంది, ఇది పరిశుభ్రమైన మరియు పరిశుభ్రమైన సమాజాన్ని రూపొందించడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అధికారులు మరియు సిబ్బంది ఈ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొన్నారు, బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యాచరణ స్వచ్ఛత (పరిశుభ్రత) సందేశాన్ని ఆకర్షణీయంగా మరియు ప్రతిధ్వనించే రీతిలో వ్యాప్తి చేసింది. రోజువారీ జీవితంలో పరిశుభ్రత మరియు పరిశుభ్రతను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారిలో అవగాహన కల్పించడం ఈ కార్యాచరణ లక్ష్యం. సందర్భంగా CGM శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా 2024 అనేది భారతదేశంలో దేశవ్యాప్తంగా పరిశుభ్రత ప్రచారం, ఇది సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2024 వరకు నడుస్తుంది. ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క 10వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది, "స్వభావ స్వచ్ఛత" యొక్క ఇతివృత్తాలను నొక్కి చెబుతుంది. పరిశుభ్రత మరియు పరిశుభ్రత యొక్క సామూహిక స్ఫూర్తిని పెంపొందించడానికి " (సహజ శుభ్రత) మరియు "సంస్కార్ స్వచ్ఛత" (సాంస్కృతిక పరిశుభ్రత). శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా SHS కార్యక్రమాలు 57 క్లీనెస్ టార్గెట్ యూనిట్లను (CTUs) గుర్తించడం ద్వారా మురికి మరియు కష్టత



సత్కరించారు. సఫాయిమిత్రలు సురక్షా శివిర్‌లో భాగంగా, సఫాయిమిత్రలకు వృత్తిపరమైన ప్రమాదాల నుండి వారిని రక్షించడానికి PPE కిట్లు మరియు రక్షణ సామగ్రిని అందించారు. సఫాయిమిత్రలలో సామాజిక భద్రతా పథకాలపై అవగాహన పెంపొందించడానికి, భారత ప్రభుత్వం యొక్క వివిధ సామాజిక భద్రతా పథకాల (PMJDY, PMJJBY, PMSBY, APY మొదలైనవి) ప్రాముఖ్యతను తెలియజేసేందుకు అక్షరాస్యత శిబిరాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాల ప్రయోజనాలను నిర్ధారిస్తుంది. వీలైనంత ఎక్కువ మంది.శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, పరిశుభ్రతను కాపాడుకోవడంలో బాధ్యత మరియు గర్వాన్ని కలిగించడమే SHS లక్ష్యం అని, ఇది ఒక్కసారి మాత్రమే కాకుండా నిరంతర సాధనగా చెప్పారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ నెట్‌వర్క్-2, శ్రీ ప్రకాష్ చంద్ర బారోర్, జనరల్ మేనేజర్ నెట్‌వర్క్ 1 – శ్రీ రవి - కుమార్ వర్మ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రజారోగ్యం మరియు పర్యావరణ సుస్థిరతపై శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తాయని, పరిశుభ్రతను జీవన విధానంగా మారుస్తాయని అన్నారు. ప్రతి పౌరునికి. భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం గుర్తించిన SLBC కార్యకలాపాల కింద రాష్ట్రవ్యాప్తంగా LDMలు నిర్వహించిన 413 ఈవెంట్‌లలో 220 ఈవెంట్‌లను లీడ్ బ్యాంక్‌గా SBI నిర్వహించింది. అధికారులు, సిబ్బంది, క్లీనింగ్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులందరి భాగస్వామ్యం, ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్‌గా సక్సెస్ చేశాయి. ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్‌ని సాకారం చేసేందుకు మరియు ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి SBI యొక్క నిబద్ధతను హైలైట్ చేసింది.

# 12న మంత్రివర్గ విస్తరణ!?

మొదటిపేజీ తరువాయి..

ఖాయమైంది. ఢిల్లీలో పార్టీ నాయకత్వంతో చర్చల తరువాత కూర్పు కొలిక్కి వచ్చింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరుగురికి అవకాశం ఉంది. కొత్త వారికి 8 అవకాశం ఇవ్వటంతో పాటుగా ప్రస్తుతం ఉన్న వారి శాఖల మార్పు ఖాయంగా కనిపిస్తోంది. మహిళకు హెూం మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ



నిర్ణయించింది. ప్రస్తుతం సీఎం రేవంత్ వద్ద ఉన్న హెూం శాఖ సీతక్కకు కేటాయించటం దాదాపు ఖాయమైంది. నిజామాబాద్ జిల్లా నుంచి ఒకరికి కేబినెట్‌లో స్థానం దక్కుతుంది. సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి పేరు ప్రచారంలో ఉంది. ఇక వాకాటి శ్రీహరికి మంత్రివర్గంలో స్థానం ఖాయమైందని తెలుస్తోంది.

**గ్రేటర్ నుంచి ఎవరికి మంత్రి పదవి ఇస్తారనేది ఆసక్తి కరం?**

కొత్తగా మంత్రివర్గంలోకి ఆదిలాబాద్ నుంచి వివేక్, ప్రేమ్ సాగర్ రావులో ఒకరికి మంత్రి పదవి దక్కనుంది. ఆరుస్థానాలు ఖాళీఉండగా నాలుగు భర్తీ చేసి రెండు స్థానాలు ఖాళీగా ఉంచుతారని తెలుస్తోంది. మైనార్టీ, ఎస్టీల కోసం మరో బెర్తు ఖాళీగా ఉంచనున్నట్లు సమాచారం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ కు పట్టు చిక్కలేదు. దీంతో, గ్రేటర్ ఎన్నికల్లోగా హైదరాబాద్ లో బలం పెంచుకునేలా కొత్త వ్యూహాల తో ముందుకు వెళ్లాలని రేవంత్ భావిస్తున్నారు. అందులో భాగంగా గ్రేటర్ నుంచి ఎవరికి మంత్రి పదవి ఇస్తారనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది

# మహాత్ముడికి ఘనంగా నివాళి

మొదటిపేజీ తరువాయి..

మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, పొంగులేటి, తుమ్మల, సీనియర్ నేత విహెచ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. అలాగే అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇకపోతే లాల్‌బహద్దూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నివాళి అర్పించారు.

# న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం

మొదటిపేజీ తరువాయి..

స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కొకైన్ విలువ దాదాపు రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. డ్రగ్స్ మహమ్మారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండా చూడటంలో భాగంగా ఢిల్లీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు బుధవారం అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ ఆట కట్టించారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ 2,000 కోట్ల విలువైన 560 కేజీల కొకైన్‌ను స్వాధీనం చేసుకుందని పోలీసులు వెల్లడించారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ లింకులపై ఆరా తీస్తున్నారు. గత కొన్నేళ్లలో రిపోర్టులు పరిశీలిస్తే కాలేజీ విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిస అవుతున్నారు. తెలిసి తెలియని వయసులో డబ్బు ఆశ చూపడంతో యువత మత్తు పదార్థాల బారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967